# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 69 | ఆదివారం 09-03-2025 | పేజీలు : 12 | వెల-6


## ఎమ్మెల్సీగా ఎవరెవరో!

### టీడీపీ ఆశావహుల్లో ఉత్కంఠ



**నామినేషన్ల దాఖలుకు రేపే గడువు**

**4 సీట్లకు 25 మందికి పైగా రేసులో**

**ఎంపికపై అధిష్ఠానం భారీ కసరత్తు**

**సీనియర్లు, బీసీ, ఎస్సీలకే ప్రాధాన్యం**

**నేడు అభ్యర్థులను ప్రకటించే చాన్స్**

**2027 నాటికి అందుబాటులోకి**

**రానున్న మరో 23 స్థానాలు**

**అప్పుడు న్యాయం చేస్తామని నేతలకు**

**నచ్చచెబుతున్న పార్టీ అధిష్ఠానం**

తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్సీ పదవుల కోసం ఆశావహుల జాబితా చాలా పెద్దగానే ఉంది. 4 స్థానాలకు ఏకంగా సుమారు 25 మందికి పైగా రేసులో ఉన్నారు. దీంతో అభ్యర్థులను ఖరారు చేసేందుకు టీడీపీలో భారీ కసరత్తే నడుస్తోంది. ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు వేసేందుకు సోమవారం ఆఖరి రోజు. గడువు దగ్గర పడటంతో ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆదివారం అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఐదు స్థానాల్లో ఒకదాన్ని జనసేన నాయకుడు

2లో



## మహిళలకు రైస్ మిల్లులు

రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ చెప్పారు. ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్న వడ్లను రాబోయే రోజుల్లో వారే నిల్వ చేసుకునేలా స్థలాలు ఇచ్చి, గోదాములు కట్టిస్తామని తెలిపారు. అలాగే, ఆ వడ్లను మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగిస్తామని వెల్లడించారు. ఇందుకు మండలానికో రైస్ మిల్లును నిర్మించి మహిళా సంఘాలకు ఇస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క అధ్యక్షతన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్షమంది మహిళలతో శనివారం నిర్వహించిన

**వడ్ల నిల్వకు గోదాములు కూడా**

**మహిళా స్వయం సహాయక సంఘాల**

**ఆధ్వర్యంలో మండలానికి ఒకటి చొప్పున నిర్మాణం**

**మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకిచ్చే బాధ్యత సంఘాలకే**

**ధాన్యం బొక్కుతున్న పందికొక్కులకు జవాబిదే..**

**వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు**

**వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి వారికే**

**చంద్ర గ్రహణం తొలగి ఆడబిడ్డలకు స్వేచ్ఛ.. వెలుగు**

**టన్నెల్ కూలినా.. పంట ఎండినా బీఆర్ఎస్ నేతల**

**పైశాచిక ఆనందం.. దానితో ఎవరూ బాగుపడలే**

**పరేడ్‌గ్రౌండ్‌లో భారీగా నిర్వహించిన**

**మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్**

**ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీ ఆవిష్కరణ**

**మహిళా సంఘాలకు రూ.22,794 కోట్ల చెక్కు**

2లో

### పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ



## బెదురు లేకుండా మళ్లీ బొంకులు



### అమరావతి, శ్రీకాకుళంలో

### అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు!

రాజధాని అమరావతి, రాష్ట్ర సరిహద్దు జిల్లా శ్రీకాకుళంలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తే ప్రపంచస్థాయి సంస్థలు నేరుగా ఇక్కడికి చేరుకుని, పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేసుకునే వీలుంటుందని భావిస్తోంది.

**రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**ప్రపంచ స్థాయి పారిశ్రామిక సంస్థలు**

**నేరుగా రాజధానికి వచ్చేలా సదుపాయం**

**సాధ్యాసాధ్యాలపై నివేదిక కోసం నోటిఫికేషన్**

**రౌడీ షీటర్ బోరుగడ్డ వీడియో విడుదల**

**తెలంగాణలో ఉన్నట్టు పోలీసుల అనుమానం**

**వైసీపీ నేతలు ఆశ్రయం ఇచ్చినట్టు సమాచారం**



గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలకు పాల్పడిన రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్... పోలీసులు తనకోసం గాలిస్తున్న విషయం తెలుసుకుని తాజాగా ఓ వీడియో విడుదల చేశాడు. గతంలో దందాలు, దౌర్జన్యాలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ను ఇష్టమొచ్చినట్టు దూషించిన కేసుల్లో అరెస్టయి ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై అజ్ఞాతంలో ఉన్న సంగతి తెలిసిందే. హైకోర్టు నుంచి బెయిల్ పొడిగింపు కోసం ఫోర్జరీ మెడికల్ సర్టిఫికెట్ సమర్పించిన విషయాన్ని దాచి ఆ వీడియోలో మొసలి కన్నీరు కార్చాడు.

## చంద్రబాబు టాస్క్‌మాస్టర్

**తనలాగే అందరూ వేగంగా పనిచేయాలనుకుంటారు: లోకేశ్**

**మా రాష్ట్రానికి ఆయనే అడ్వాంటేజ్**

**జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేం**

**సీఎం కొడుకును కావడం వల్ల**

**మరింత కష్టపడాల్సి వస్తోంది**

**మహిళా దినోత్సవం రోజు జరపాలి**

**‘ఇండియా టుడే’ కాంక్లేవ్‌లో మంత్రి**

న్యూఢిల్లీ, చీఫ్ బ్యూరో పల్లె వెలుగు
కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ అడ్వాంటేజ్‌గా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ఉన్నారని మంత్రి లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రిని తమకు టాస్క్‌మాస్టర్‌గా అభివర్ణించారు. అందరూ తనలాగే వేగంతో పనిచేయాలని ఆశిస్తుంటారని తెలిపారు. అసెంబ్లీ నిబంధనలను కాదని వైసీపీ

2లో





## బాబు భరోసా

మార్కాపురంలో ఐదున్నర గంటలపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. మహిళా సదస్సులో తాను నవ్వుతూ.. మహిళలను నవ్విస్తూ ఉత్తేజంగా మాట్లాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇటు మహిళా సదస్సులోనూ, అటు పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ వెలిగొండను తానే పూర్తిచేస్తానని పునరుద్ఘాటించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణ వ్యవహారానికి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించారు. మార్కాపురం జిల్లాను చేస్తున్నానని నిర్దిష్టంగా ప్రకటించారు. కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ వారికి కొన్ని సూచనలు చేశారు. ఎమ్మెల్యే పనితీరును కూడా ప్రధానంగా ప్రస్తావించారు. మొత్తంగా నారాయణరెడ్డి పనితీరు మెరుగుపడాలని చురకవేశారు. అవసరమైనప్పుడు అందరి చిట్టా విప్పుతానని హెచ్చరించారు.

వివరాలు 2లో

**వెలిగొండను పూర్తిచేస్తాం..**

**గోదావరి జలాలూ ఇస్తాం**

**మార్కాపురంను జిల్లా చేస్తున్నా**

**ఉపన్యాసం కన్నా మహిళలకు శిక్షణకే**

**ప్రాధాన్యమిచ్చిన చంద్రబాబు**

**నవ్వుతూ నవ్విస్తూ మాట్లాడిన సీఎం**

**కేడర్‌లో భరోసా కల్పించేలా ప్రసంగం**

**పనితీరు మెరుగుపడాలంటూ ఎమ్మెల్యే**

**కందులకు చురకలు**

# బాబు భరోసా

ప్రజా సమస్యలు, పశ్చిమప్రాంత అభివృద్ధిపై నిర్దిష్టమై న హామీలు ఇవ్వడంతోపాటు కేడర్‌కు భరోసా కల్పిస్తూ.. మహిళలకు ఊకదంపుడు ఉపన్యాసం ఇవ్వకుండా పారిశ్రామిక ఎదుగుదల దిశగా వారిలో ఉత్తేజం నింపుతూ కార్యక్రమం నిర్వహించ డంలో సీఎం చంద్రబాబు సఫలీకృతుల య్యారు. శనివారం మార్కాపురం వచ్చిన ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనటమే గాక టీడీపీ కేడర్‌తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. డ్వాక్రా, మెప్మా మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే అంశాలపై అనేక సంస్థలతో ప్రభుత్వపరంగా ఒప్పందాలు చేసుకున్నారు.

**వెలిగొండకు గోదావరి జలాలు కూడా..** మహిళా సదస్సులో ఒక మహిళా రైతు సాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని సీఎంను కోరారు. వెంటనే చంద్రబాబు.. పూర్తికాలేదా! నీళ్లు రావడం లేదా!? మరి మొన్న ఆయన (జగన్) ప్రాజెక్టును జాతికి అంకితం చేశానని ప్రకటించారు కదా! అంటూ వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వం ఆడిన డ్రామాను మహిళలతోనే చెప్పించే ప్రయత్నం చేశారు. అనంతరం ఆయన వెలిగొండను తాను పూర్తిచేయటమే గాక నీటి సమస్య ఎదురుకాకుండా గోదావరి జలాలను కూడా ఈ ప్రాజెక్టుకు మళ్లిస్తానని వివరించారు. పోలవరం నుంచి బనకచర్ల రిజర్వాయరుకు నీటి మళ్లింపు కార్యక్రమం చేపడుతున్నందున అక్కడి నుంచి గోదావరి నీటిని కూడా తరలించి వెలిగొండ ప్రాజెక్టు ద్వారా మీ జిల్లాకు అందిస్తామన్నారు. అందుకు అవసరమైన భూసేకరణ పూర్తిచేస్తానని, పెండింగ్‌లో ఉన్ననష్టపరిహారం చెల్లించడంతో పాటు పనులన్నీ పూర్తిచేసి సంతృప్తిగా జలాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత కార్యకర్తల సమావేశంలోనూ ఈ విషయంపై మరోసారి స్పష్టతనిచ్చారు.

**మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తా** మహిళా సదస్సులో ఒక విద్యార్థిని మాట్లాడుతూ మార్కాపురం జిల్లా విషయాన్ని ప్రస్తావించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో కేడర్ అడగకుండానే సీఎం చంద్రబాబు జిల్లా విషయాన్ని ప్రస్తావించారు. 'మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తా. అందులో ఎలాంటి భేషజాలు లేవు. ఎన్నికల సమయంలోనే నేను హామీ ఇచ్చా. తప్పకుండా చేస్తా. తద్వారా అన్నిరంగాలలో ఈ కొత్త జిల్లాకు రావాల్సిన సౌకర్యాలన్నీ కల్పిస్తా' అని స్పష్టంగా వెల్లడించారు.

**సదస్సులో నవ్వుతూ.. నవ్విస్తూ** తొలుత రెండు గంటలపాటు మహిళా సదస్సులో పాల్గొన్న చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలకు పోకుండా వారికి భరోసా కల్పించే విధంగా సదస్సును నిర్వహించారు. ఒకవైపు యాంకర్, మరోవైపు మహిళలు అడిగిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలిచ్చారు. మధ్యమధ్యలో చలోక్తులతో మహిళలను నవ్వించారు. డ్వాక్రా, మెప్మా మహిళలకు మరింత రుణసౌకర్యం కల్పించి వారు తయారుచేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా వాటి ప్రతినిధుల ద్వారా ఆయా అంశాలపై మహిళలకు సమాచారాన్ని ఇప్పించారు. తొలుత రమారమి గంటసేపు స్టాల్స్‌ను సందర్శించి ఆయా కంపెనీలతో ఒప్పందాలు చేసుకునే కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఆ వెంటనే రెండుగంటల పాటు సదస్సులో పాల్గొన్నారు. మహిళలు కొన్ని ప్రశ్నలు సూటిగా వేసినా.. జీతాలు పెంచాలంటూ వెలుగు ఉద్యోగినులు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు అర్జీలు ఇచ్చినా వినమ్రతతో సమాధానం చెప్పడం విశేషం..

**పదవుల విషయంలో కేడర్‌కు స్పష్టత** పార్టీ కార్యకర్తల సమావేశంలో గంటసేపు పాల్గొన్న చంద్రబాబు.. కేడర్‌కు పూర్తిస్థాయిలో భరోసా కల్పించారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో చేస్తున్న మార్పులను వివరిస్తూ టీడీపీ కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పోస్టులు అన్న సంకేతాలు ఇచ్చేశారు. ఎమ్మెల్యేలు చెప్పారని కార్యకర్తలను పక్కనపెట్టే ప్రశ్నే లేదని సూటిగా స్పష్టం చేశారు. రానున్న మూడు నెలల్లో వాట్సాప్ యాప్ ద్వారా కేడర్‌తో అప్పటికప్పుడు ముచ్చటిస్తానని చెప్పడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ, నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కార్యకర్తలకు అన్యాయం జరగదన్న స్పష్టత ఇవ్వగలిగారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పదవులు పొందినవారు ఎవరైనా పనిలో విఫలమైతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**కందుల పనితీరు మెరుగుపడాలి** కార్యకర్తల సమావేశంలో మార్కా పురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి పనితీరు మెరుగుపడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని అంశాలలో బాగోలేదు, కొన్ని అంశాలలో బాగుంది అంటూ తదనుగుణ వివరాలను కార్యకర్తలకు వెల్లడించారు. ఒక్క నారాయణరెడ్డి గురించే కాదు.. అందరు ఎమ్మె ల్యేల గురించి చెబుతున్నానంటూ కొన్ని అంశాలను ఆయన ప్రస్తావించారు. చివర్లో మార్కాపురం విషయా నికొస్తే అంటూ 'గత ఎన్నికల్లో 7.2శాతం మెజారిటీతో గెలిచాం. కానీ ఇక్కడ శాశ్వతంగా గెలవాలంటే మెజారిటీ 15శాతానికి పెరగాలి. అందుకు తగ్గట్లు అటు ఎమ్మెల్యే, ఇటు కార్యకర్తలు కలిసి పనిచేయాలి. కానీ తన వద్ద ఉన్న సమాచారాన్ని బట్టి చూస్తే పనితీరు అందుకు తగ్గట్లు లేదు' అని వ్యాఖ్యానించారు. పార్టీ సభ్యత్వంలో నియోజకవర్గం 104వ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం వివిధ రకాలుగా పేదలకు సేవాకార్యక్రమాలు చేస్తుంటే మూడింటిలో మాత్రమే ఎమ్మెల్యే పాల్గొన్నారని తెలిపారు. దీంతో కందుల జోక్యం చేసుకుని కాలి ఆపరేషన్ కారణంగా ఇబ్బంది వచ్చిందని చెప్పగా, వెరీ హ్యాపీ.. ఆపరేషన్ సక్సెస్ అయింది, ఇక వేగంగా పనిచేయండన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నో ర్యాంకులో ఉన్నారో చెప్పనని, పనితీరు మాత్రం మెరుగుపర్చుకోవాలని సూచించారు.

**సతీమణి కోసం రూ.25వేల చీర కొనుగోలు** స్టాల్స్ సందర్శన సందర్భంగా రూ.25వేల ఖరీదైన చీరను తన సతీమణి కోసం చంద్రబాబు కొనుగోలు చేశారు. స్టాల్స్‌ను సందర్శించే క్రమంలో మొబైల్ చేనేత వస్త్రాల విక్రయా లను ఆయన పరిశీలించారు. ఆ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని చేనేత సొసైటీల నుంచి 36 రకాల వస్త్రాలను తెచ్చి మొబైల్ వాహ నంతో అన్ని ప్రాంతాల్లో వ్యాపారం చేస్తున్నట్లు అందులోని మహిళలు వివ రించారు. చీరలు, పంచెలు, ఇతర పలు వస్త్రాలను చూపించగా చీరను ఆయన ఆసక్తిగా చూశారు. పక్కన ఉన్న మహిళా అధికారులను వీటిలో ఏ చీర బాగుం టుందో చూడమని కోరిన చంద్రబాబు.. వారు సూచిం చిన చీరను తీసుకున్నారు. ఖరీదు ఎంత అని నిర్వాహ కులను సీఎం అడగ్గా రూ.26,140 అని చెప్పడంతో రూ.25వేలు ఇవ్వాలని తన సిబ్బందికి సూచించడం తోపాటు వ్యాపారం బాగా చేస్తున్నారని మొబైల్ వాహనంలోని మహిళలను నవ్వుతూ అభినందిం చారు. స్టాల్స్ సందర్శన సందర్భంగా ఒక చోట గుర్రపు డెక్కతో తయారు చేసిన పలు వస్తువులను చూసిన సీఎం అక్కడ టోపీ పెట్టుకొని ఉత్సాహపడ్డారు

# చంద్రబాబు టాస్క్‌మాస్టర్

అధ్యక్షుడు జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని తేల్చిచెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీలో శనివారం ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. 'జగన్ వైసీపీ నాయకుడు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. వాటిని కాదని ఆయనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేం' అని స్పష్టంచేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపైనే అక్రమంగా 23 కేసులు నమోదు చేశారని.. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతోపాటు హత్యాయత్నం కేసులు సైతం పెట్టారని తెలిపారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎవరికీ నిరసన తెలిపేందుకు అవకాశం లేదని, తమ ఇంటికే తాళ్లు కట్టారని చెప్పారు. ఇప్పుడు జగన్ ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళు_న్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కంటే ఆయనకే అధిక భద్రత ఉందని చెప్పారు. ఏ భాష నేర్చుకోవాలనుకుంటున్నారో ఎంచుకునే అవకాశాన్ని పిల్లలకే ఇవ్వాలి' అని తేల్చిచెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న ఆందోళనతో తాను ఏకీభవిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. జనాభాను నియంత్రించడం దక్షిణ రాష్ట్రాలకు ప్రతికూలం కాకూడదన్నారు. అయితే ప్రస్తుత నిష్పత్తులు కొనసాగుతాయని కేంద్రం తేల్చిచెప్పిందని గుర్తుచేశారు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నందున దీనిని ప్రచారాస్త్రం చేశారని.. అందుచేత ఇందులోకి ఆంధ్రప్రదేశ్ చొరబడాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

**నైపుణ్యగణన సవాల్..** నైపుణ్య గణన కంటే కుల గణన చాలా సులభమని లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో నైపుణ్య గణనను సవాల్‌గా తీసుకుని పనిచేస్తున్నామని చెప్పారు. విశాఖలోనే డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని, ఆ విషయంలో మరో ఆలేచనే లేదన్నారు. వై2కే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందితే.. ఇప్పుడు ఏపీ వంతని చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయని.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళుతున్నామనితెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిపూర్ణత సాధించానని తెలిపారు. ఎంబీఏ చదవడం బిజినెస్‌కు మంచిదని, రాజకీయాలకు మాత్రం పాదయాత్ర ముఖ్యమని, అది రాజకీయాల్లో ఎంబీయే వంటిదన్నారు. 'ప్రజలతో మమేకం కావడం, సమస్యలను దగ్గరగా చూడడం, లోతుగా అర్థం చేసుకోవడం వంటివన్నీ దానిద్వారానే నేర్చుకున్నాను. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలోనే వచ్చింది. ఈ నెలాఖరు నాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా అందిస్తాం. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తాం. ఆంధ్రప్రదేశ్ ఐటీ నుంచి ఏఐకి మారుతోంది' అని తెలిపారు.

**సామాన్య కార్యకర్తనే..** తనను తాను మూడో తరం రాజకీయ నాయకుడిగా ఎప్పుడూ భావించలేదని లోకేశ్ చెప్పారు. తానొక టీడీపీ కార్యకర్తగానే భావిస్తానన్నారు. సీఎం చంద్రబాబుకు కొడుకును కావడం వల్ల పదిరెట్లు ఎక్కువ కష్టపడాల్సి వస్తోందని.. ఆయన ప్రతిరోజూ తనను గమనిస్తూనే ఉంటారని తెలిపారు. 1985 నుంచి టీడీపీ గెలవని మంగళగిరి నుంచి పోటీచేసి 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూశానని తెలిపారు. 2024 ఎన్నికల్లో పోరాడి 91వేల భారీ మెజారిటీతో గెలిచానని చెప్పారు. కష్టమైన మానవ వనరుల అభివృద్ధి శాఖను ఎంచుకున్నానన్నారు. తన భార్య బ్రాహ్మణి తన క్రెడిట్ కార్డు బిల్లు కడుతుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఈ ఒక్క రోజు మాత్రమే కాదని, ప్రతిరోజూ జరుపుకోవాలని లోకేశ్ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీగా ఎవరెవరో!

నాగబాబుకు కేటాయించడం, ఆయన నామినేషన్ దాఖలు చేయడం కూడా జరిగిపోయింది. మిగిలిన నాలుగు స్థానాలను టీడీపీ అభ్యర్థులకే కేటాయించనున్నారు. ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లో నలుగురు బీసీ, ఒక కాపు సామాజిక వర్గం నేతలు ఉన్నారు. ఒక స్థానాన్ని జనసేన కోటాలో కాపు సామాజికవర్గం ద్వారా భర్తీ చేస్తున్నారు. మిగిలిన నాలుగు స్థానాల్లో ఈసారి బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇవ్వాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది. ఎమ్మెల్సీ సీట్ల ఖరారులో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తారా లేక జూనియర్లను ప్రోత్సహిస్తారా అన్న చర్చ టీడీపీలో జరుగుతోంది. మంత్రివర్గ కూర్పులో అధికశాతం జూనియర్లకు అవకాశం కల్పించారు. మండలిలో 2027 వరకు వైసీపీ ఆధిపత్యం కొనసాగనున్న నేపథ్యంలో సీనియర్లకు, బలంగా గళం వినిపించే వారికి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలు యోచిస్తున్నారు. వీరిలోనూ ప్రాంతాలు, సామాజికవర్గాల వారీగా కసరత్తు చేసి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

**ఎందరో ఆశావహులు...**

అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు అవకాశం ఇస్తే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయం మేరకు తమ సీట్లను త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందని భావిస్తున్నారు. అలాంటి వారిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎసఎన్ వర్మ ముందుంటారు. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం వర్మ తన సీటును త్యాగం చేశారు. ప్రస్తుతం పవన్ సోదరుడు నాగబాబు కూడా ఎమ్మెల్సీగా వెళుతున్న నేపథ్యంలో వర్మకు ఇవ్వకుంటే అది కేడర్‌కు తప్పుడు సంకేతాలను పంపుతుందన్న ప్రచారం ఉంది. దీంతో వర్మకు దాదాపు ఖాయమన్న ప్రచారం ఉంది. వర్మతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు దక్కనివారిలో దేవినేని ఉమ, కొమ్మాలపాటి శ్రీధర్, ప్రభాకర్ చౌదరి వంటి వారు ఉన్నారు. ఇక బీసీ కోటాలో బుద్దా వెంకన్న, బీదా రవిచంద్ర, జంగా కృష్ణమూర్తి వంటి వారు రేసులో ఉన్నారు. వీరిలో జంగా కృష్ణమూర్తి ప్రస్తుతం టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. బీసీల్లో గవర సామాజికవర్గానికి చెందిన వెంకన్న తనకు ఎమ్మెల్సీ ఇస్తే దాని ప్రభావం తమ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్రతో పాటు రాజధాని ప్రాంతంలోని ఉమ్మడి కృష్ణా జిల్లాలోనూ ఉంటుందని పార్టీ పెద్దలకు చెబుతున్నారు. బీదా, జంగా యాదవ సామాజికవర్గం కోటాలో పోటీ పడుతున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఈ సామాజికవర్గం నుంచి(టీడీపీ) పార్థసారథి ఉండగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు ఉన్నారు. ఎస్సీ కోటాలో మాదిగ సామాజికవర్గం నుంచి కేఎస్ జవహర్, మాల సామాజికవర్గం నుంచి పరసా రత్నం, పీతల సుజాత రేసులో ఉన్నారు.పీతల సుజాతకు రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టారు.

**ఉన్నవి నాలుగే... 2027 వరకు ఆగండి** ఎమ్మెల్సీ ఆశావహులు భారీగా ఉన్నా ప్రస్తుతానికి కేవలం 4 స్థానాలే ఉన్నాయి. దీంతో అందరికీ న్యాయం చేయడం సాధ్యం కాదని, 2027 వరకు వేచి ఉండాలని పార్టీ అధిష్ఠానం నచ్చచెబుతోంది. 2027 నాటికి 23 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయి. వీటిలో ఎమ్మెల్యే కోటాలో 7, స్థానిక సంస్థ కోటాలో 11 ఉండగా.. గవర్నర్ కోటాలో 5 స్థానాలు ఖాళీ కానున్నాయి. ఇందులో ఒకటి టీడీపీ, మరొకటి జనసేనది కాగా మిగిలిన సీట్లు వైసీపీవి. గవర్నర్ కోటాలో మొత్తం 8 ఎమ్మెల్సీ స్థానాలు ఉండగా ఇవన్నీ వైసీపీ ఖాతాలో ఉన్నాయి. వీరిలో కత్తి పద్మశ్రీ ఇప్పటికే రాజీనామా చేశారు. ఈ స్థానానికి 2029 వరకు గడువు ఉంది. 2026 జూలై నాటికి రెండు, 2027 జూన్‌లో మరో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతాయి. 2027 నాటికి ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్సీ సీట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వీలైనంత ఎక్కువ మందికి న్యాయం చేసే అవకాశం ఉందని పార్టీ అధిష్ఠానం చెబుతోంది. ప్రస్తుతానికి సీనియర్లయిన బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చి, 2027 నాటికి లోకేశ్ టీమ్‌కి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దల యోచనగా ఉంది. ఏదేమైనా సోమవారంతో నామినేషన్లకు గడువు ముగియనుండటంతో ఎమ్మెల్సీ ఆశావహుల ఉత్కంఠకు ఆదివారం నాటితో తెరపడే అవకాశం ఉంది.

# మహిళలకు రైస్ మిల్లులు

ఇందిరా మహిళా శక్తి సమావేశంలో ఆయన 'ఇందిరా మహిళా శక్తి మిషన్-2025' పాలసీని ఆవిష్కరించారు. 2,82,552 మహిళా సంఘాలకు రూ.22,794 కోట్ల చెక్కును అందజేశారు. మహిళలకు 31 పెట్రోల్ బంకులు, 128 సోలార్ ప్లాంట్స్ అందించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా పథకాల కింద రూ.44.80 కోట్ల చెక్కును అందజేశారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎసఆర్టీసీలో నడిపే 20 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా.. 'కోటి మందిని కోటీశ్వరులను చేద్దామా!?' అంటూ మహిళలతో నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసుకుంటున్న కొందరు మిల్లర్లు పంది కొక్కుల్లా వాటిని కాజేస్తున్నారు. వాటిని తిరిగి ఇవ్వడం లేదు. లెక్కలూ చెప్పడం లేదు. ఆ దొంగలను వదలం. వారికి బుద్ధి చెబుతాం. అదే సమయంలో, రైస్ మిల్లులు, గోదాములు నిర్మించేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తాం. ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతోపాటు వాటి నిర్మాణాలకు అవసరమైన రుణాలూ ఇప్పిస్తుంది. తద్వారా దొంగలకు గుణపాఠం చెప్పినట్లు అవుతుంది. ఒక అన్నగా ఇది నా బాధ్యత" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని చెబుతూ.. అందుకు ఓ విధానాన్ని రూపొందించే బాధ్యతను సీఎసకు, సెర్ప్ సీఈవోకు అప్పగించారు.

**పైశాచిక బీఆర్ఎస్ నేతలు** "ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి మనుషులు చనిపోతే బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారు. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా చనిపోయినా.. కాలేజీ కూలినా.. పంట ఎండినా.. రేవంత్‌ను తిట్టవచ్చంటూ నన్ను తిట్టడంలో పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాళ్లు ఎందుకంత పైశాచిక ఆనందం పొందుతున్నారు. పైశాచిక ఆనందంతో ఎవరూ బాగుపడిన దాఖలాల్లేవు. అది రాష్ట్రానికి మంచిది కాదు" అంటూ సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏడుపులు మాని.. రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "రాష్ట్రానికి పదేళ్లు చంద్ర గ్రహణం పట్టింది. మహిళా శక్తి ముందు చంద్ర గ్రహణం అంతరించిపోయింది. ఇవాళ రాష్ట్రంలో ఆడబిడ్డలు స్వేచ్ఛను, సమానత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చూస్తున్నారు. చంద్ర గ్రహణం తొలగి.. ఇవాళ రాష్ట్రంలో అక్క చెల్లెమ్మలు వెలుగులు చూస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన చూశారు. అప్పట్లో మహిళల పట్ల పాలకులు వివక్ష చూపారు. ఆనాడు సీఎంగా ఉన్న చంద్రశేఖర్ రావు తన మొదటి ఐదేళ్లలో ఆడబిడ్డను మంత్రివర్గంలోకి కూడా తీసుకోలేదు. కమీషన్లకు కక్కుర్తి పడి విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే పనిని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించారు. ఇప్పుడు మా 15 నెలల పాలన చూస్తున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను ఏకీకృతం చేస్తున్నాం. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. అందులో భాగంగానే ఆడబిడ్డలకు పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అప్పగించాం. 1.30 కోట్ల జతల విద్యార్థుల యూనిఫాంలను కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నాం. గతంలో రూ.25గా ఉన్న కుట్టుకూలిని రూ.75కు పెంచాం" అని వివరించారు. ఇందిరమ్మ పాలనలో కొండా సురేఖ, సీతక్క మంత్రులుగా పని చేస్తున్నారని, మరెంతో మందికి సముచిత స్థానం కల్పించామని రేవంత్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తి స్ఫూర్తిగా తీసుకుని ఆడబిడ్డల అభివృద్ధికి పని చేస్తానని సంకల్పం చెప్పుకొన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తేనే రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని స్పష్టం చేశారు.

**ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు** కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మహిళలకు అప్పగించామని, రవాణా శాఖ ద్వారా 1000 విద్యుత్తు బస్సులను మహిళలు తిప్పేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలి విడతలో 150 బస్సులను ఆడబిడ్డలకు అప్పగిస్తున్నామని, ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులను చేస్తున్నామని వివరించారు. "అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను మహిళా సంఘాల చెంతకు చేర్చాం. ఆయా సంఘాలు వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లను నిర్వహించడమే కాకుండా అవి ఉత్పత్తి చేసే విద్యుత్తును విద్యుత్తు శాఖకు అమ్మేలా చేశాం.

## ఎక్కడైతే స్త్రీ గౌరవింప బడుతుందో అక్కడే ధర్మం నిలబడుతుంది.

### ముసినిపల్లి కుమార్ గౌడ్ ములుగు డిసిసి స్పోక్స్ పర్సన్.



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 8 పల్లె వెలుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీ ముసినిపల్లి కుమార్ గౌడ్ గారు మీడియాతో మాట్లాడారు జగతికి మూలం స్త్రీ, ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో ఆ రాజ్యం ఆ దేశం సుఖ సంతోషాలతో వెల్లివిరుస్తుంది, అందరూ ఆరోగ్యంగా చల్లగా శాంతియుతమైన జీవనం కొనసాగిస్తారు స్త్రీని పూజించే గౌరవించే ప్రాంతంలో రాజ్యంలో ఆ దేశంలో ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తుంది అన్నారు. స్త్రీని తల్లిగా చెల్లిగా దేవతామూర్తిగా పూజించే సంప్రదాయం మన దేశంలో ఉంటుంది. మన దేశాన్ని కూడా స్త్రీగా భరతమాతగా పూజిస్తాము గౌరవిస్తాము అందుకే మన దేశం అంటే ఇతర దేశాలకు గౌరవం. అయితే అదంతా ఒకప్పుడు కానీ నేడు అంతా వ్యతిరేకంగా ఉంది స్త్రీని అత్యంత పవిత్రమూర్తిగా పూజించే మన దేశంలో మహిళల మీద అకృత్యాలు అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భరతమాతకు జై అంటూనే ఆధునిక నవ భారతమాతలైన మన స్త్రీ మూర్తులను అత్యంత పాషవికంగా అత్యాచారం చేసి హత్య చేయడం ఇటీవల మనం చూస్తున్నాము. మన దేశంలో ఉన్న మమణిపూర్ రాష్ట్రంలో స్త్రీలను వివస్త్రలను చేసి నగ్నంగా ఊరేగించి మూకుమ్మడి అత్యాచారానికి పాల్పడి హత్య చేయడం ప్రపంచమంతా చూసింది . ఇదంతా తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతోన్మాద రాజకీయ పార్టీలు, మతోన్మాద సంస్థలు కుల మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలు కొట్టుకు చస్తుంటే వారు దేశాన్ని దోచుకుంటున్నారు దేశభక్తి ముసుగు వేసుకొని దేశద్రోహానికి పాల్పడుతూ దేశ సంపదను దోచుకుని బినామీలకిచ్చి దేశాన్ని దాటించడం ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా నిజమైన దేశభక్తులు ఎవరో ప్రజలు తెలుసుకోవాలని ఈ మతోన్మాద రాజకీయ శక్తుల ప్రలోభాలకు మాయమాటలకు బలి కావద్దని అభ్యర్థించారు. మహిళల మీద జరిగే అఘాయిత్యాలలో ప్రపంచంలోనే ఫస్ట్ ర్యాంకులో మన దేశం ఉన్నది ఇది చాలా సిగ్గుచేటు. ముఖ్యంగా గత 12 సంవత్సరాలుగా మహిళల మీద , మరీ ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళల మీద జరిగే ఆకృత్యాలు ఎక్కువైనాయి ఇది చాలా శోచనీయమైన విషయం అని వాపోయారు. మహిళల మీద జరిగే అన్యాయాలు అఘాయిత్యాలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కట్టుదిట్టమైన జీవోలు చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు అలాగే మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అనేక రంగాలలో మహిళామూర్తుల కృషి అసమాన్యమైనదని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్య వైద్య పారిశ్రామిక క్రీడా రాజకీయ రంగాలలో మన దేశాన్ని అభివృద్ధి చేయడంలో మహిళామణుల పాత్ర అనన్య సామాన్యమైనదని కొనియాడారు రాజకీయ రంగంలో చూసుకున్నట్లయితే ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ల పాత్ర గణనీయమైనదని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం మన రాష్ట్రాన్ని ,మన ములుగు జిల్లాను అభివృద్ధి చేయడంలో మనందరి ఆడపడుచు సమ్మక్క సారక్కల వారసరాలు మంత్రివర్యులు శ్రీ ధనసరి సీతక్క గారి పాత్ర అసమాన్యమైనదని, వారు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి రేయింబవాళ్లు రాష్ట్ర అభివృద్ధికై మరీ ముఖ్యంగా మన నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. కావున తల్లి కడుపులో నుండి పుట్టిన ప్రతి పౌరుడు ఇతర స్త్రీలలో తన తల్లిని చెల్లిని చూసుకొని గౌరవించి ఆపదలో ఉన్న ఆడవాళ్ళను కాపాడుటకు సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ సందర్భంగా మహిళలోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## అమరావతి, శ్రీకాకుళంలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు!

అలాగే భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి సమీపంలోనే శ్రీకాకుళం జిల్లాలో మరో ఎయిర్‌పోర్టు నిర్మించాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనను కార్యరూపంలోకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయ అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీఎల్) సాంకేతిక, ఆర్థిక అంశాల సాధ్యాసాధ్యాలపై నివేదిక (టీఈఎఫఆర్)ను సమర్పించేందుకు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన టీఈఎఫఆర్‌ను వేసేందుకుగాను బిడ్లను పిలిచింది. బిడ్లు దాఖలుకు 32 వారాల గడువు ఇచ్చింది. విమానాశ్రయాల నిర్మాణానికి అనువైన ప్రదేశంతో పాటు ఆర్థికంగా వ్యాపారాభివృద్ధి అవకాశాలను గుర్తించాలని ఏపీఏడీసీఎల్ కోరింది. ఈ విమానాశ్రయాల సదుపాయాలను వినియోగించుకునే వారి సంఖ్య సమీప భవిష్యత్తులో ఏ మేరకు పెరుగుతుంది... వాణిజ్యం, సరుకు రవాణాకు అవకాశాలు ఎలా ఉంటాయో కూడా అంచనా వేయాలని కోరింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో భాగంగా విమానాశ్రయ నిర్మాణాలను చేపట్టాలని సీఎం చంద్రబాబు యోచిస్తున్నారు. ఏప్రిల్ నుంచి రాజధాని నిర్మాణ పనుల్లో కీలకమైన అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి వాటిని నిర్మించడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ విద్యా, వైద్య సంస్థలను స్థాపించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'హైదరాబాద్' అనుభవంతో... గతంలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం జరగక ముందు ప్రపంచస్థాయి సంస్థలకు ఉమ్మడి రాష్ట్ర రాజధానిపై పెద్దగా అవగాహన ఉండేది కాదు. అందరూ చెన్నై విమానాశ్రయానికి వెళ్లేవారు. అక్కడి నుంచి రోడ్డు లేదా రైలు మార్గంలో హైదరాబాద్‌కు వచ్చేందుకు అంతగా ఆసక్తి చూపేవారు కాదు. హైదరాబాద్‌లో విమానాశ్రయ నిర్మాణం తర్వాత ప్రపంచ స్థాయి సంస్థలు వర్తక, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు అక్కడికి రావడం ప్రారంభించాయి. అమరావతికి సమీపంలోనే గన్నవరంలో విమానాశ్రయం ఉన్నా ఏపీ రాజధానికి దగ్గరలోనే ఉందని ప్రపంచానికి తెలియడం లేదు. ఈ అనుభవాల దృష్ట్యా అమరావతిలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మించాలని చంద్రబాబు భావిస్తున్నారు. అదేవిధంగా శ్రీకాకుళంలోనూ విమానాశ్రయ నిర్మాణం చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సాంకేతిక, ఆర్థిక అంశాల సాధ్యాసాధ్యాలపై నివేదికను కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

### కూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ

### మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి

### మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

# మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దారు చంద్రన్న

## మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని ప్రోత్సహకాలు అందిస్తాం,,,, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 8 అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహింస్తు ద్వాక్రా స్వయం శక్తి మహిళా సంఘాల విజయాలతో ప్రపంచమే ఏపీ వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయూతనూ ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ లక్ష్యాలను నిర్దేశించారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించటం కోసం నాడు ద్వాక్రా తీసుకొచ్చారని, ద్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ రోజు ద్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంగనవాడి మహిళలు టిడిపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముగతి గ్రామ పంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలు





## గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి,

నందవరం పల్లె వెలుగు మార్చి 8 ముగతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరుపాక్షి రెడ్డి ఈ.ఓ.ఆర్.డి సందీప్ , పంచాయతీ కార్యదర్శి రవి వెల్ఫేర్ శాఖ అధికారులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు. మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సర్పంచ్ విరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ, "మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలదే. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి మహిళా వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందాలి. స్వయం సహాయక సమూహాలు, వ్యాపార అవకాశాలు, ఉద్యోగ అవకాశాలను



వినియోగించుకొని ఆత్మనిర్భరంగా ఎదగాలి. మహిళల హక్కులు, భద్రత, సాధికారత కోసం అందరూ కలిసి పని చేయాలి." వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతపై ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు, గ్రామంలో విశేష కృషి చేసిన మహిళలను సన్మానించారు

# ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని నిరూపించిన బధిర ( మూగ, చెవిటి ) మహిళలు.



## -బధిర మహిళల మధ్య ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందం.
## -భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది.
## -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు :ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని బధిర మహిళలు నిరూపించారని, భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు రాష్ట్ర నలు మూలల నుంచి నంద్యాలకు వచ్చిన బధిర ( మూగ, చెవిటి ) మహిళల మధ్య ఘనంగా తాను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో రాష్ట్ర స్థాయి బధిర ( మూగ, చెవిటి ) మహిళలు వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొందరికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసిన ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటికీ భిన్నంగా మూగ, చెవిటి ( బధిర ) మహిళలు వారిలో లోపం ఉన్నా ఉన్నత చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలను పోషిస్తూ తాము ఎవరికీ తక్కువ కాదని నిరూపిస్తున్నారని వారికి నా హ్యాండ్సఫ్ అని ఎంపీ శబరి అన్నారు. శుభ కార్యలలో కేక్ కట్ చేసి ఆనందం కోసం శబ్దంతో కూడిన చప్పట్లు కొట్టడం చూశామని, అయితే ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మూగ, చెవిటి ( బధిర ) మహిళలు కేక్ కట్ చేయగానే రెండు చేతులు పైకెత్తి చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేయడం తనను కలిచి వేసిందన్నారు. ప్రతి విద్యార్థిని మధ్యలో చదువు ఆపుకోవద్దని, చదువు మహిళకు మనో ధైర్యం అందిస్తుందని, సమాజంలో మహిళ గౌరవంగా జీవించేందుకు చదువు ఆయుధంగా ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉద్యోగ, ఉపాధి చేస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న బధిర మహిళలే అందుకు స్ఫూర్తి అని నిజమైన మహిళా సాధికారత అంటే ఇదేనని, అన్ని రంగాల్లో మహిళలు రానించాలని, రాష్ట్ర నలుమూలల నుంచి నంద్యాలకు వచ్చి తనకు అపూర్వ స్వాగతం పలికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండుగలా



నిర్వహించిన బధిర ( మూగ, చెవిటి ) మహిళలకు నా ధన్యవాదములు అని ఎంపీ శబరి అన్నారు. వికలత్వం శాపం కాదని, వాటిని అధికమించి ముందుకు సాగే మహిళలు ఏ సమస్య, కష్టం వచ్చిన మీ ఎంపీ బైరెడ్డి శబరి ఉన్నారన్నది మరచిపోకుండా తనకు ఫోన్ చేయాలని ఎంపీ చెప్పడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యాలూరి మెట్ట వద్ద ఉన్న నవజీవన్ మూగ, చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బధిర మహిళా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ ఎం. మేరీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విష్ణుప్రియ, రాష్ట్ర కమిటీ సభ్యురాల్లు టీ ఆర్ వి సత్యవాణి, ధరణి, స్వర్ణ, మంజుల, వరలక్ష్మి, రామాంజనమ్మ, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మూగి. వినీత, నంద్యాల జిల్లా కోర్టు జూనియర్ అసిస్టెంట్ పాశం వెంకట కళ్యాణి తదితర బధిర మహిళలు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీస్ ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు ):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ మరియు నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది సహకారంతో జిల్లా మహిళా పోలీసులతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాల పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కళ్యాణ మండపం నుండి వై జంక్షన్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపల్ ఆఫీస్ వద్ద మానవహారంగా ఏర్పడి భేటీ బచావో భేటీ పడావో , స్త్రీలను గౌరవిద్దాం సమాజ అభ్యున్నతికి తోడ్పడుతాం అంటూ నినాదాలు చేయడం జరిగింది.అనంతరం తిరిగి రాజారెడ్డి కళ్యాణమండపం వద్దకు ర్యాలీగా కొనసాగుతూ మహిళా దినోత్సవం గురించి అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మంద. జావళి తో పాటు





మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు జయరాములు ,రమేష్ కుమార్ మరియు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా , సబ్ ఇన్స్పెక్టర్ కుమారి మరియు జిల్లాలోని మహిళా పోలీసులు మరియు గ్రామ/ వార్డు మహిళ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరిస్తే సహించం

## గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసినట్లు

నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని ఏఐబిఎస్ కార్యాలయంలో వివిధ గిరిజన సంఘాల నాయకులతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏఐబిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాలనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు కేవలం 7% మాత్రమే రిజర్వేషన్ ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే మరిచినట్టు ఉన్నారు. స్వతంత్రం వచ్చి దాదాపుగా 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి గిరిజనులకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యుత్తు లేక విద్య మరియు తదితర కార్యక్రమాలకు కొంతమంది గిరిజనులు దూరంగా అడవి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కాస్త కూసో విద్యను అభ్యసించిన వారు పట్టణాల్లో గ్రామాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. ఇంకా అభివృద్ధికి నోచుకోని అనేక గిరిజన తండాలు గూడాలు ఉన్నాయని అలాంటి వారిలో ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందినటువంటి ఇతర కులస్తులను గిరిజన జాబితాలో చేరుస్తామంటే గిరిజనులు తీవ్రంగా అన్యాయానికి గురి అవుతారు ఇలాంటి ఆలోచనలు ప్రతిపాదనలు మానుకుంటే బాగుంటుందని గిరిజనులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం కూడా ఇలాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పడంతో అనేక ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రతిపాదన అసెంబ్లీలో ప్రస్తావించడం చాలా బాధాకరమైన విషయం అని ఒక ఎమ్మెల్యే స్థానంలో ఉండి అందరికీ సమానంగా చూసే బాధ్యత ఎమ్మెల్యే పై ఉంటుంది అన్న విషయాన్ని కూడా ఆమె మర్చిపోయినట్టున్నారు. పుట్టపర్తిలో తమ గెలుపుకు కారణం గిరిజనులు కూడా అన్న విషయానికి ఆమె మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయం అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది మాత్రమే రాయలసీమ ప్రాంతంలో ఆర్థికంగా రాజకీయంగా మరియు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని ప్రస్తావించడం చాలా బాధాకరమైన విషయం ఇది. అదేవిధంగా రాయలసీమలో ఉన్న గిరిజనుల పరిస్థితి కూడా ఏంటో ఒకసారి అసెంబ్లీలో మాట్లాడి ఉంటే ఎంతో బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రామచంద్రుడు. ఏఐ బిఎస్ రాష్ట్ర నాయకులు బీలావత్ శంకర్ నాయక్. దుమావత్ స్వామి నాయక్. విక్రమ్ సింహ నాయక్. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్. నాసరి సుంకన్న. జిపిఎస్ కార్యదర్శి . రవి నాయక్. డి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ నాయక్. లాయర్ అశోక్ నాయక్. నాగార్జున. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 10రోజుల్లోపు చార్జిషీట్ ఫైల్ చేయాలి : జిల్లా కలెక్టర్



అనంతపురం మార్చి 8 పల్లె వెలుగు దినపత్రిక ఎన్నికల తర్వాత జరిగిన హింసకు సంబంధించిన కేసులపై 10 రోజుల్లోపు ఛార్జిషీట్ షీట్ ఫైల్ చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పోలీస్ శాఖకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు- 2024 తర్వాత తిరిగిన హింసపై జిల్లా ఎస్పీ జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల తర్వాత జరిగిన హింస చాలా సున్నితమైన అంశమని, ఈ విషయంలో బాధ్యులైన వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారికి ఆదేశాలు జారీ చేశారు.

# ఇసుక ట్రాక్టర్లు జప్తు



పామిడి (అనంతపురం జిల్లా )మార్చ్ 8 ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను, ఒక %జేజదీ%ని పోలీసులు పట్టుకున్నారు. తంబళ్లపల్లి గ్రామాల సరిహద్దు లోని వంకల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ తెలిపారు.

# నీటి పైపులు గోడౌన్ తనిఖీ చేసిన కమిషనర్ నయీమ్ అహ్మద్.



గుంతకల్లు (అనంతపుర్ జిల్లా ) మార్చి 8 పల్లె వెలుగు దినపత్రిక గుంతకల్ మున్సిపాలిటీ నుంచి మార్కెట్లోని తాగునీటి పైప్లైన్ లీకేజీ కోసం నిలువచేసిన పైపులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ గారు ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులతో కలసి తనిఖీ చేశారు. అనంతరం గోడౌన్ లో నిలువ ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. మున్సిపాలిటీలో తాగునీటి పైపుల లీకేజ్ ల మరమ్మత్తు ల కోసం ఈ సామాగ్రిని తెప్పించినట్లు కమిషనర్ తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు





తాడిపత్రి అనంతపురం జిల్లా మార్చ్ 8 పల్లె వెలుగు దినపత్రిక తాడిపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను గురువారం నిర్వహించారు. తాడిపత్రి సీ.డీ.పీ.ఓ. సాజిదా బేగం ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగం గా ఆటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. జెండర్ ఈక్వాలిటీ, బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కల్పించినట్లు సిడిపిఓ సాజిదా బేగం తెలిపారు.

# ఘనంగామహిళాదినోత్సవం



మంత్రాలయం మార్చి08 (మంత్రాలయం పల్లె వెలుగు మార్చి 08వతేదీన మహిళా తొలి వెర్షన్ ఫిబ్రవరి 28వతేదీన 1909న న్యూయార్క్ నగరంలో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా నిర్వహించిన మహిళా దినోత్సవం ఇది 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళా సమావేశంలో జర్మన్ ప్రతినిధులను ప్రేరేపించింది. తేదీ నిర్ణయించక పోయినా, యేటా ప్రత్యేక మహిళా దినోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించింది. మరుసటి సంవత్సరం యూరప్ అంతటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క మొదటి ప్రదర్శనలు మరియు జ్ఞాపకార్థ కార్యక్రమాలు జరిగాయి. 1917 రష్యన్ విప్లవంలో మహిళల మహోన్నతపాత్రను గౌరవించటానికి వ్లాదిమిర్ లెనిన్ 1922లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించారు. తరువాత దీనిని సోషలిస్ట్ ఉద్యమం మరియు కమ్యూనిస్ట్ దేశాలు ఆ తేదీన జరుపుకున్నాయి . 1977లో ఐక్యరాజ్యసమితి దీనిని ప్రోత్సహించిన తర్వాత ఈ సెలవుదినం ప్రధాన స్రవంతి ప్రపంచ సెలవు దినంగా మారింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేక దేశాలలో ప్రభుత్వం సెలవు దినంగా మారింది. మహిళా హక్కులలో ఒక నిర్దిష్ట సమస్య, ప్రచారం లేదా ఇతివృత్తానికి సంబంధించి యునైటెడ్ మహిళా దినోత్సవాన్ని సెలవుదినాన్ని పాటిస్తుంది.

# ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాల ప్రదానం

## -ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
## -పురస్కారాలు అందుకున్న రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయ్ కుమారి, రత్నలక్ష్మి, వెంకటేశ్వరి
## -సత్వర కార్యచరణ లక్ష్యంతో మహిళల సమగ్ర అభివృద్ధి

నంద్యాల ప్రతినిధి. మార్చి 08 .పల్లె వెలుగు భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోరామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి,ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు మరియు కవయత్రి రత్నలక్ష్మి,సంఘమిత్ర ద్వారా సామాజిక సేవలు అందిస్తున్న వెంకటేశ్వరి లను శాలువ, పూలమాల, జ్ఞాపిక, పురస్కార ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ సత్వర కార్యచరణ ద్వారా మహిళల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ మసూదనరావు,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, మహిళల అభివృద్ధి దేశ పురోగతికి కీలకమన్నారు. మహిళల అభివృద్ధి తో పాటు మహిళల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ వసుధ,డాక్టర్ హరిత,మహిళా విభాగం నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ అనూష, మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శులు డాక్టర్ సుసుమ, డాక్టర్ శైలజ, సీనియర్ వైద్యులు డాక్టర్ కార్తీకి, డాక్టర్ సత్యశివసుందరి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ లలిత, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ తనూజ, డాక్టర్ ఆరీఫా బాను,డాక్టర్ జాస్మిన్ సుల్తానా, రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రగతి,డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, ,డాక్టర్ మధు సూచనరావు,డాక్టర్ సహదేవుడు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి , కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు



# వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 కి వ్యతిరేకంగా ఓటు వేయాలని శ్రీమతి డా,,శబరి, నంద్యాల ఎంపీ కి వినతిపత్రాన్ని ఇచ్చిన నంద్యాల ముస్లిం జేఏసీ



నంద్యాల ప్రతినిధి :-మార్చి 08 పల్లె వెలుగు నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవాధ్యక్షులు ఎస్. ఎండి. అబులైస్, ఎస్. అబ్దుల్ సమద్ ల ఆధ్వర్యం లో కన్వీనర్లు సద్దాం హుస్సేన్, ట్రెజరర్ ఎస్పీ బాష, మీడియా సెక్రటరీలు జాకీర్ , ఉస్మాన్ సిపిఐ బాబా ఫక్రుద్దీన్, ఎస్ డీపీఐ ఏజాజ్ , మౌలానా రహమతుల్లా, ముఫ్తీ ఖదీర్, ఆల్ మేవా ఖాసిం, ఏఐఎంఐఎం అక్బర్, జమాఆతె ఇస్లామీ అబ్దుల్ అలీం మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు ఈ రోజు స్థానిక ఎల్ కే ఆర్ ఫంక్షన్ హాల్ లో నంద్యాల ఎంపీ శ్రీమతి శబరి ని కలిసి వారికి మొదట అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి వారిని షాలువతో ఘనంగా సత్కరించి, ఖురాన్ గ్రంథాన్ని బహుకరించారు. పిమ్మట వారు మార్చ్ 10 వ తేదీన పార్లమెంట్ లో ప్రవేశపెట్టబోయే వక్ఫ్ ( సవరణ) బిల్లు 2024 కు వ్యతిరేకంగా ఓటువేయాలని కోరుతూ వారికి వినతి పత్రాన్ని ఇచ్చారు. వారు మాట్లాడుతూ, నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలుగా, సమాజ హితాన్ని మరియు న్యాయాన్ని కాపాడే ఎంపీ నిబద్ధతను తాము ఎల్లప్పుడూ అభినందిస్తున్నామని ప్రస్తుతం పార్లమెంటులో మార్చి 10, 2025న ప్రవేశపెట్టబోయే వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై తాము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామని. ఈ బిల్లు ముస్లిం సమాజం మరియు వక్ఫ్ ఆస్తుల పరిపాలనపై ప్రతికూల ప్రభావాన్ని చూపేలా వుందని.

**తమ ప్రధాన ఆందోళనలు:**

1. వక్ఫ్ బోర్డుల్లో ముస్లింలేతర సభ్యులను చేర్చడం : ముస్లింలేతరులు వక్ఫ్ బోర్డుల్లో భాగమవడం వల్ల వక్ఫ్ యొక్క ఆత్మను దెబ్బతీసే ప్రమాదం వుందని.
2. జిల్లా కలెక్టర్లకు అధికారం కట్టబెట్టడం: ఇది వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తిని తగ్గించి, వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ఇస్లామిక్ నిబంధనలకు విరుద్ధంగా మారే ప్రమాదం వుందని.
3. వక్ఫ్ సృష్టిపై పరిమితులు: ఇది కొత్తగా ఇస్లాం స్వీకరించినవారిని వక్ఫ్ సృష్టించే అవకాశం నుంచి దూరం చేస్తుందని.
4. 'వక్ఫ్ బై యూజ్' వ్యవస్థ రద్దు: వక్ఫ్ డాక్యుమెంటేషన్ లేకపోయినా, ప్రజలు సంవత్సరాలుగా వాడుతున్న వక్ఫ్ ఆస్తులను గుర్తించే 'వక్ఫ్ బై యూజ్' విధానాన్ని రద్దు చేయడం అనేక వక్ఫ్ ఆస్తులను నష్టం కలిగించే అవకాశముందని.
5. ఈ బిల్లు వక్ఫ్ ఆస్తుల ఆక్రమణకు అవకాశం ఇస్తున్నదని నంద్యాల నియోజకవర్గంలోని ముస్లిం సమాజం ఎంపీ నాయకత్వంపై అపారమైన విశ్వాసాన్ని కలిగి వుందని. ఎంపీ పార్లమెంటులో తమ హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తుతారని నమ్ముతున్నామని. కావున, వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024కి వ్యతిరేకంగా ఎంపీ తన ఓటు వేయాలని, అలాగే వక్ఫ్ నిబంధనల్లో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే, ముస్లిం సమాజం తో సంపూర్ణంగా చర్చించి, వారి అంగీకారంతోనే చేయాలని, ఎంపీ స్వయంగా సమర్థించాలని కోరుతున్నామని. ఎంపీ మద్దతుతో, తాము మతపరమైన తమ సంపదను రక్షించుకోవచ్చని నమ్ముతున్నామని, ఎంపీ సహాయానికి తాము ఎల్లప్పుడూ కృతజ్ఞులుగా వుంటామని అన్నారు. ఎంపీ శబరి సానుకూలంగా స్పందిస్తూ తాము తమ పూర్తి మద్దతు ఇస్తామని కేవలం తమ పార్టీ అడ్డుకోవడం వల్లనే నేడు ఈ బిల్లు జెపిసి కి వెళ్లిందని అన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో యావత్ ముస్లిం సమాజం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఐదు కోట్ల ఈమెయిల్లు పంపించిందని, ఇటీవల మన రాష్ట్రంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా కడపలో 5 లక్షల మందితో సదస్సు ఏర్పాటు చేశారని, జమాఆతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో యాభైవేల మందితో విజయవాడాలో గొప్ప సదస్సు,నంద్యాలలో కూడా%×% ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారని, నేడు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో విజయవాడాలో మహాధర్నా నిర్వహించ బడుతుంది,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ నారా చంద్రబాబు నాయుడు , బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ల పార్టీ ఎంపీ ల వ్యతిరేక ఓట్లతో ఈ బిల్లు వీగిపోయేలా చేసే శక్తి ఉన్నదని, కావున సమస్త ముస్లిం సమాజ శ్రేయస్సు కోరి వారు ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిర్ణయం చేసుకోవాలని కోరారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలను ముస్లిం సమాజం ఎప్పటికి క్షమించదని హెచ్చరించారు. సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత,అధిక ధరలు, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు, ప్రభుత్వాస్తులు కార్పొరేటీకరణ, స్త్రీలకు రక్షణ కరువైన, విద్వేషాలు పెచ్చరిల్లడం లాంటి సమస్యలను పక్కదోవ పట్టించడానికి, ముస్లిం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అర్పించుకోవడానికి, ఇప్పటికే అన్ని రంగాలలో ఎస్సీ, ఎస్టీల కన్నా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ముస్లింలను అధోగతి పాలు చేయడానికి బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకుని వస్తుందని, కావున అభ్యుదయవాదులు, సెక్యులర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు , దీనికి వ్యతిరేకంగా గళమెత్తాలని కోరారు ఈ కార్యక్రమం లో నంద్యాల ముస్లిం జేఏసీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు, బిల్డర్ అబ్దుల్లా,కోహినూర్ మహబూబ్ బాషా, టిడిపి మునీర్ అహ్మద్, టిడిపి సర్దార్. ఫరూక్, ఎస్ డి పి ఐ కలాం, కరిముల్లా, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్యారా రసూల్, గోల్డ్ స్మిత్ ఫయాజ్, మార్కెట్ హర్షద్,మిల్లి కౌన్సిల్ ఉస్మాన్ ,మహబూబ్ బాషా, తెలుగు దాయి అలీ, సౌదాగర్ సయ్యద్ అసదుల్లా, జబీవుల్లా, ఇందాతుల్లా, సయ్యద్ ఉబేదుల్లా, నూర్ భాషా, మజీద్ ఖాన్.తదితరులు పాల్గొన్నారు. నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నంద్యాల జిల్లా

## ఎల్లార్తి .కౌతాళం .ఉరుకుంద గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పునప్రారంభించాలి ప్రజా దర్బార్ లో

**ఎమ్మెల్యే డా.బివి జయనాగేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందించిన మైనారిటీ నాయకులు.**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 8 పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి .ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నుండి ఎల్లార్తి కౌతాళం, వయా ఊరుకుంద గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పున ప్రారంభించాలని ముస్లిం మైనారిటీ నాయకులు కె యం డి ఫరూక్ .షాభిర్ .ముల్లా ,కలిముల్లా,నజీర్,నవాజ్.అమానుల్లా .ఇషాక్. బడేసాబ్,అబ్దుల్లా .ఫరీద్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి ఆర్టీసీ బస్సులు కౌతాళం,ఉరుకుంద ఎల్లర్తి, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు గతంలో నడిచేవని ప్రస్తుతం బందు చేశారు.ముస్లింల పవిత్ర పుణ్యక్షేత్రం ఎల్లార్తి, కౌతాళం గ్రామాలకు మళ్లీ బస్సులను పున:ప్రారంభించాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సుబ్బారెడ్డి



డోన్ నంది పత్రిక మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోన్ సివిల్ జడ్జి జస్టిస్ తంగమణి మాట్లాడుతూ మహిళల భద్రతకు అనేక చట్టాలు రూపొందించబడ్డాయని అలాగే మహిళలపై నేరాలకు శిక్షలు పెంచారని, గృహహింస నుండి మహిళల రక్షణ చట్టము, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టము, పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా ఫోస్కో చట్టము ,వరకట్న సంబంధిత నేరాల చట్టము, బాల్యవివాహాల నిషేధ చట్టము మొదలైన చట్టాలు భారత ప్రభుత్వం మహిళల హక్కుల కోసం భారత ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్ బాబు మాట్లాడుతూ తక్కువ పనిగంటలు, మెరుగైన జీతము, ఓటు వేసే హక్కు కోసము న్యూయార్క్ సిటీలో 15వేల మంది మహిళలతో ప్రదర్శన చేశారన్నారు.ఈ డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని 1909 ఫిబ్రవరి 8న తెరిసా మల్కిల్ సూచన మేరకు న్యూయార్క్ నగరంలో మహిళా దినోత్సవం మొట్టమొదటగా జరిగిందని అన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరము మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు బివై సుబ్బారాయుడు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వము క్రింది డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వము మహిళలు ,పిల్లలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధానికి అన్ని చోట్ల కమిటీలు ఏర్పాటు చేయాలని, .ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశటీకరణ ఆపాలని, లేబర్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, అధిక ధరలు తగ్గించాలని,స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు పెన్షన్ ,గ్రాడ్యుటీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జడ్జి తంగమణి ని శాలువా, పూలమాలతో సత్కరించారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు విజయ లక్ష్మి, లక్ష్మీనరసమ్మ, రాజేశ్వరి, నాగజ్యోతి ,రాజేశ్వరి, ఖాసింబి, సుమలత , రహమత్బీ లను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మీ నాయక్, ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్రసాద్ పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 .పల్లె వెలుగు నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్కూల్ కరస్పాండెంట్, నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ సతీమణి హలిమ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వైద్యులు డాక్టర్ అరుణకుమారి, ప్రముఖ మానసిక వైద్యాలు డాక్టర్ ఆరిఫా భాను, రోటరీ ఇన్నర్ వీల్ చైర్మన్ విజయ, మాజీ చైర్మన్ వసుంధర, ఆత్మీయ సేవా సమితి వ్యవస్థాపకురాలు స్వాతి, కౌన్సిలర్లు జైనాభి, సన్నల అనూష, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల , ఆర్ఆర్ఆర్ వ్యవస్థాపకుడు సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మహిళలని ఘనంగా సన్మానించడం జరిగింది.శ్రమ పరంగా, వేతన పరముగా, విద్యా పరంగా, సామాజిక పరముగా స్త్రీల కు సమన్యాయం అందాలనే లక్ష్యం తో ఎన్నో పోరాటాల ద్వారా సాధించిన దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వక్తలు తెలిపారు.అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో తల్లితండ్రులు మనకు ఇచ్చిన స్వేచ్ఛను నిర్లక్ష్యం చేయకుండా విద్యాపరంగా, ఆర్థిక పరముగా ఎదిగేందుకు క్రమశిక్షణ తో కూడిన జీవితముతో ఇప్పటినుండి తగిన ప్రణాళిక లను సిద్ధం చేసుకోవాలన్నారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.

**- శ్రీమతి కె. శిరీష, జిల్లా సంక్షేమ అధికారిణి.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 8 పల్లె వెలుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర %ూ ×ూూ% గారి ఆదేశాల మేరకు ఆదివారం రోజున ములుగు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధులు %ం% ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో జిల్లా స్థాయి లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్. ధనసరి అనసూయ గారు ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా లో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచినవారికి ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు కూడా గౌరవ మంత్రివర్యులు %ం% జిల్లా కలెక్టర్ గార్ల చేతుల మీదుగా అవార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. మన ములుగు జిల్లాలోని మహిళా ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పెద్దఎత్తున ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్ డిపిఐ కార్యాలయంపై ఇడి దాడిని ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు ): నంద్యాల జిల్లా ఎస్డిపిఐ కార్యాలయంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ దాడులు నిర్వహించడాన్ని నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పు పట్టారు. ఈ సందర్భంగా డాక్టర్. చింతల మోహన్ ,దాసరి చింతలయ్య ,మాట్లాడుతూ ఢిల్లీలో ఎస్డిపిఐ జాతీయ అధ్యక్షున్ని అరెస్టు చేసినందుకు నిరసన తెలిపినందుకు నంద్యాల జిల్లా ఎస్డిపిఐ కార్యాలయంపై దాడులు చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి హక్కు ఉందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం సరైంది కాదన్నారు. ఇడి అధికారులు దాడులు చేయడం నియంతృత్వ చర్యలను తలపిస్తోందన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఆయిన ఇడి ఇటువంటి దాడులు చేసి బెదిరించాలని చూడడం సరయింది కాదన్నారు. రాజకీయ నాయకుల్ని అక్రమ. అరెస్టులతో వేధించడని ఖండిస్తున్నాం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు దాసరి చింతలయ్య, డాక్టర్. చింతల మోహన్ రావు ,ప్రసాద్, జాకిర్, రవి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మార్చి 12న మహా ధర్నా జయప్రదం చేయండి

**-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ**



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు :నంద్యాల: 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్, అన్వేస్లిప్ లు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష లు %ఎ%, నాగేశ్వరావు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాలవెంకట్ లు అన్నారు. శనివారం నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల,పండురంగాపురం గ్రామలలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటికోసం ఏ పని దొరుకుతే ఆ పనికి డిగ్రీ, పీజీ చదువుకున్న నిరుద్యోగులు ఆటో, భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళ్తున్నారన్నారు. ఆ పనుల్లో కూడా పోటీ పెరిగే చేతునిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలను నివారించి ఉపాధి హామీ పని 200 రోజులకు పెంపు చేయాలన్నారు. వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ అందించాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి మార్చి 12వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని: పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలుపాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు :అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నంద్యాల డిపో నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు డిపిటిఓ నంద్యాల రజియా సుల్తానా ఆధ్వర్యంలో డిపో మేనేజర్ వి.గంగాధర్ రావు సహకారంతో , ఆటపాటలతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ అయిన హృదయకృష్ణ ని మరియు డాక్టర్ బి వి క్రాంతిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలో ఆరుగురికి ఉత్తమ మహిళలు ఆత్మకూరు డిపోకు చెందిన ఈ ఎస్ లక్ష్మి మరియు బి.రూపావాని , నంద్యాల డిపోకు చెందిన హెచ్ యన్ లక్ష్మమ్మ , ఆళ్లగడ్డ డిపోకు చెందిన లక్ష్మీదేవి , డోన్ డిపో కి చెందిన వైవియల్ దేవి , సెక్యూరిటీ కానిస్టేబుల్ వెంకటేశ్వరి కి బహుమతులు బహుకరించడం జరిగింది.



## నిరు పేదలకు వాటర్ బాటీల్స్ పంపిణీ

నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు : నంద్యాల పట్టనంలో జరిగిన ముగ్గుల పోటీలో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఆ పోటీల్లో కొన్ని వాటర్ బాటీల్స్ మిగిలినవి వాటిని నిరు పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జింక నరేంద్ర మరియు చింతలపల్లె వాసు పాల్గొన్నారు.



# కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం



### స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలి
### బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు బాధ్యత తీసుకోవాలి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ..కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరం లోని ఎమ్ఆర్సీ కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం సాధించడమే మహిళలు సాధించిన గొప్ప గెలుపుగా అభివర్ణించారు..మహిళల పట్ల లింగ వివక్ష, ఓటు హక్కు, చదువుకునే అవకాశం లేని పరిస్థితులను అధిగమించి నేడు ఈ స్థానానికి ఎదగడం అంటే ఇదంతా మహిళలు ప్రపంచ వ్యాప్తంగా చేసిన పోరాటమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో పొదుపు ఉద్యమం వల్ల మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని కలెక్టర్ పేర్కొన్నారు..నేడు పొదుపు సంఘాల వద్ద ఉన్న డిపాజిట్ లు కలిపితే ఒక బ్యాంక్ సరిపోదని కలెక్టర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా కర్నూలు జిల్లా లో పొదుపు ఉద్యమాన్ని చారిత్రక అంశంగా అభివర్ణిస్తూ, జిల్లాలో పొదుపు మహిళలు అద్భుత విజయాలు సాధించారని, వారు సాధించిన విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు..సమాజంలోనే కాదు కుటుంబంలో కూడా మహిళ పాత్ర చాలా విశిష్టమైనదని కలెక్టర్ తెలిపారు.. పిల్లల్ని పెంచడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని ప్రయోజకులుగా చేయడంలో తండ్రి బాధ్యత కంటే తల్లి బాధ్యత ఎక్కువని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యతలో మహిళలు తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు..జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని కలెక్టర్ తెలుపుతూ, మీ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఐసిడిఎస్ పిడి కి సమాచారం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ మహిళలకు తెలిపారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందించడం జరుగుతోందన్నారు..ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందించడం జరుగుతోందని, నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎమ్ఎస్ఎంఈ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలు గా ఎదిగేలా ఉండాలన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యు లు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని, అయితే వీటికి తగిన మార్కెటింగ్ లేదన్నది తన అభిప్రాయం అన్నారు.. ఇందుకు సంబంధించిప్లాట్ ఫాం ను వినియోగించు కుని స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఫోటో లేదా వీడియో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లయితే ఉత్పత్తుల ఆర్డర్లను ఎక్కువగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.. దీనికి సంబంధించి ఫ్లిప్కార్ట్ తో కూడా ప్రభుత్వం టై అప్ అవుతోందని, %ూచీణజ% లో వెంటనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు...తద్వారా భవిష్యత్తు లో ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. ఈరోజు %ూచీణజ% కింద దాదాపుగా 6000 మందిని ఎన్రోల్ చేయడం జరిగిందన్నారు.. ఎంఎస్ఎమ్ఈ ల కింద మహిళ లకు ఈరోజు దాదాపు రూ. 13.27 కోట్ల రుణాలు, ర్యాపిడో



ప్రోగ్రాం కింద ఎలెక్ట్రిక్ స్కూటీ లను 25 మంది సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా బీసీ కార్పొరేషన్ నుండి 50 మందికి ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నామన్నారు...ఈ అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు... కుట్టు శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న వారికి కర్నూలు ఎంపీ ఎంపీ ల్యాడ్ కింద 60 కుట్టు మెషీన్ లను అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ సహాయంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నుండి డివిజన్ కి 200 మంది చొప్పున 600 మందికి మిల్లెట్ బేకింగ్ మీద శిక్షణను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు.. మహిళలందరూ ఈ అవకాశాలను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుని ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మహిళలు, అటు పుట్టినింటిలోనూ, ఇటు మెట్టినింటి లోనూ బరువు బాధ్యతలు మోస్తూ అమోఘమైన పాత్ర పోషిస్తారన్నారు. ప్రతి మగవాడి వెనుక ఒక మహిళ ఉంటుందనేది ఒక నగ్న సత్యం అన్నారు. ఇందుకు తానే ఒక సాక్ష్యం అని, తన భాగస్వామి సహకారంతోనే చిరుద్యోగి స్థాయి నుంచి ఎంపీ స్థాయికి చేరుకున్నానని ఎంపీ తెలిపారు.. జిల్లా లో పరిపాలనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, పోలీస్, తదితర డిపార్ట్మెంట్ లలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు..

## మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**డోన్ పల్లె వెలుగు మార్చి 08** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడం కోసం ఇది విస్తృతంగా నిర్వహిస్తారు. ఈరోజు లింగ సమానత్వం హక్కుల మహిళలపై హింస, మహిళలకు సమాన హక్కులు ముఖ్యమైన ఎక్కువగా మాట్లాడుతారు. సౌమ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోయట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుగుతారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని డోన్ పట్టణంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కోర్ట్ మెజిస్ట్రేట్ తంగమణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక శక్తి ఉన్నదే మహిళ అని కొనియాడారు. అదే మహిళలకు కష్టం వస్తే ఆదుకోవడానికి చట్టం ఉందని ఆ చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే మహిళలు ధైర్యంగా సమాజంలో జీవించగలుగుతారని అన్నారు. మహిళలు వేధింపులకు గురి అయితే పోలీస్ స్టేషన్లను ఆశ్రయించాలని లేదా కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందాలని సూచించారు మహిళా సంఘం నాయకురాలు షమిమ్ బేగం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న స్వయం ఉపాధి కల్పనని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన మెజిస్ట్రేట్ తంగమణి నీ మహిళలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సంఘం నాయకురాలు షమీం బేగం మాట్లాడుతూ మహిళలకు విద్యార్థినిలకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే న్యాయపరంగా పరిష్కరించబడే వరకు అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసూర్య పద్మావతి, మాధవి లత, షేక్ షబానా, జి.లక్ష్మి దేవి, చాముండేశ్వరి, రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**కర్నూలు పల్లె వెలుగు మార్చి 08** రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న కర్నూల్ అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. వసతి గృహ నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, మహిళలు ఎలా ఎదగాలి ఏదైనా కష్టం వచ్చినప్పుడు పిరికి వారిలా మరణం వరకు వెళ్తూ ఉంటారు. క్షణికావేశంలో క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా మనం ఏంటో బతికి చూపించాలి అని ఆమె అన్నారు. వసతి గృహములోని వారి మధ్య మహిళల మధ్య కేక్ కట్ చేసి అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే షెల్టర్ లో వాళ్లందరికీ వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది. మహిళలు షెల్టర్ లోని వారు సన్మానం చేసి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మహిళలు వసతి గృహంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

### ఫీజు రియంబర్స్మెంట్ 3200 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయండి...
### నంద్యాల జిల్లా వైయస్సార్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి...
### విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటాం... బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులు....
### విద్యార్థులను సైతం నయవంచనకు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వం....



**నంద్యాల జిల్లా :- బనగానపల్లె నియోజకవర్గం ప్రతినిధి మార్చి 08 పల్లె వెలుగు** బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశంలో విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మకు వందనం లాంటి పథకాలకు సంబంధించిన డబ్బును చెల్లించకపోవడంపై కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఈ సందర్భంగా గుండం నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇంట్లో ఎంతమంది చదువుతుంటే వారికి అంత మందికి అమ్మకు వందనం పథకం అందించడం జరుగుతుందని మహిళలను మోసం చేయడమే కాకుండా చివరకు విద్యార్థులను సైతం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం నకు త్వరలోనే విద్యార్థులు చరమగీతం పాడడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో కొన్నిచోట్ల విద్యార్థులు సైతం ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికే వైఎస్ఆర్ పార్టీ కంకణం కట్టుకోవడం జరిగిందని అందులో భాగంగానే ఈనెల 12వ తేదీన జరగబోయే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో యువత పోరు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ పార్టీ ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా యువకులే వైయస్సార్ పార్టీకి గుండెలాంటి వారిని అందుకే అదే రోజు యువత పోరు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టడం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం వైయస్సార్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పూజారి శ్రీనివాసులు, బనగానపల్లె మండల యువజన అధ్యక్షుడు తూర్పంటి శ్రీనివాసరెడ్డి, కోయిలకుంట్ల మండల యువజన అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, సంజామల మండల వైఎస్ఆర్ పార్టీ యువజన అధ్యక్షుడు తోట వెంకటేశ్వర రెడ్డి, కోయిలకుంట్ల మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

## అదుపుతప్పి విగ్రహాన్ని ఢీకొట్టిన కారు..





### ప్రయాణికులకు స్వల్ప గాయాలు

**మర్రిపాడు మార్చి 08 పల్లె వెలుగు** : నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై కంద్రిక సెంటర్ దగ్గర కారు అదుపుతప్పి ఎన్టీఆర్ విగ్రమును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకి గాయాలు కావడంతో 108 వాహనంలో క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్సై శ్రీనివాసరావు చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హిందుత్వమంటే ఆత్మస్వరూప జ్ఞానమే



### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

**నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు** ):హిందుత్వమంటే నిత్యము, శాశ్వతము అయిన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎస్.భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత జిల్లా వైద్య అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు అశ్వాటి రాముడు, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి



శివశంకర్ రెడ్డి, గ్రామ సత్సంగ సభ్యులు కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, శరబన్న, తూర్పాటి సామన్న, నరేంద్ర గౌడ్, కాశయ్యాచారి, యం.స్వామన్న, తిరుపతయ్య, రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్మాగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పరివర్తన లైఫ్ సెంటర్లో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం







**నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని ఎస్ ఆర్బిసి లో వున్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మహిళలను 200 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి అదేవిధంగా మహిళలను సన్మానించడం జరిగింది .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎస్సార్ బీసీ నందు పరివర్తన లైఫ్ సెంటర్లో మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ అమీర్ భాష పాల్గొని మహిళలు అందరూ ధైర్యం తోటి పట్టుదల తోటి సమాజంలో ఎదురయ్యే సమస్యలను విజయవంతంగా ఎదుర్కోవాలని వారికి మేము ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదాబాయి అడిషనల్ డిహెచ్ఎంఓ నంద్యాల జిల్లా,డాక్టర్ బి వి ఎస్ నాయుడు,డాక్టర్ తనూజ ఐకాన్ హాస్పిటల్ ,డాక్టర్ షర్మిల భాను ఇండస్ హాస్పిటల్స్,డాక్టర్ శశికళ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,డాక్టర్ నీరజ ఐకాన్ హాస్పిటల్ ,డాక్టర్ నిరంజన్ ప్రొఫెసర్ నంద్యాల మెడికల్ కాలేజ్, మహిళలు పాల్గొన్నారు.

# మహిళలను మహారాణుల చూడాలన్నదే ఓటమి ప్రభుత్వం ధ్యేయం,

### మహిళ సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీఠ,
### ఆదర్శ మహిళలను సన్మానించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బుడ్డా,
### మహిళ దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా,
### ప్రజా సమస్యల పరిష్కారానికై సైనికుడిలా పని చేస్తా,,

**ఆత్మకూరు మార్చి 8పల్లె వెలుగు** మహిళాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి నాంది అని మహిళల సంక్షేమ వృద్ధికి కృషి చేస్తూ అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించి మహిళలను మహారాణులుగా చూడాలన్నదే కూటమి ప్రభుత్వం ద్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, శనివారం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే మహిళలతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు, జ్యోతి ప్రజ్వలన చేసి మహిళ మణులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు, వివిధ రంగాల్లో ఉపాధి పొందుతున్న ఆదర్శ మహిళలను అభినందిస్తూ బుడ్డా ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతి ఆధునిక సమాజంలో మహిళలు వంటింటికి పరిమితం కాకుండా వారిలోని ప్రతిభను కనపరిచి అన్ని రంగాల్లో రాణించాలని అందుకు ప్రభుత్వంతో పాటు నా నియోజకవర్గ అక్క చెల్లెమ్మలకు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు, ఆడదంటే అబల కాదు సబల అనేలా ప్రతి ఒక్కరు ధైర్యంతో అన్ని రంగంలోని రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు, వివిధ రంగాల్లో ఉపాధి పొందుతూ ఆదర్శ మహిళలకు నిలిచిన వారిని సన్మానించడం సంతోషంగా ఉందని మహిళనే కదా అని ఆలోచించకుండా ప్రభుత్వం అందించే అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలపడాలన్నారు, నియోజకవర్గంలోని అక్క చెల్లెమ్మలకు అన్నివేళలా అండగా ఉంటూ ఉపాధి కల్పించి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తానని అన్నారు, అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ప్రజల నుంచి వ్యక్తిగత సామాజిక అంశాలపై దాదాపు 150 వినుతులను స్వీకరించారు, ఒక్కొక్కరి సమస్యలను సావధానంగా విని నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు, నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఆపద అంటే అరక్షణం ఆలస్యం చేయకుండా సహాయక చర్యలు అందిస్తూ అండగా నిలుస్తానని ఎమ్మెల్యే అన్నారు, నియోజకవర్గ ప్రజల సమస్య పరిష్కారానికి సైనికుడిలా పని చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



## శ్రీవారి తెప్పోత్సవానికి ముస్తాబైన తిరుమల

తిరుమల, 2025 మార్చి 8: తిరుమలలో శ్రీవారి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు సర్వం సిద్ధమైంది. మార్చి 9 నుంచి 13 వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు స్వామి పుష్కరిణిలో స్వామి, అమ్మవార్లు తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవం కోసం పుష్కరిణిని సుందరంగా అలంకరించారు. ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేకంగా తెప్పను ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

# మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు





**-పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు**

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 08 .పల్లె వెలుగు మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేవిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, అన్ని సంఘాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. 20వ శతాబ్ద ప్రథమార్ధంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఉత్తేజ పరిచారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడు తోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం గమనం సృష్టే లేదన్నారు. అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ కోరారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.



## మహిళా సమైక్య ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు



పల్లె వెలుగు గడివేముల ఈ కార్యక్రమం గౌరవ సలహాదారులు బి సుభద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి హాజరై అందరికీ అంతర్జాతీయ శుభాకాంక్షలు మహిళా శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ ఒక మాతృమూర్తి ఆమె అన్నిటికంటే వెలకట్టలేని లేని అంత పెద్ద మహిళగా గుర్తింపుగా పొందిన దేశ వీర నారీమణుల్లో మహిళ ఒకరు అని చెప్పుకోవచ్చు మన దేశానికి రాష్ట్రానికి చాలామంది మహిళలు ప్రధాన మంత్రులు మహిళా మంత్రులు ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు అయినటువంటివారులు మహిళ ఒకరు మహిళలు దేనిలో కూడా సర్లేరు అనే విధంగా ఇప్పుడు ప్రతి మహిళ తన కర్తవ్యం ఏర్పోర్ట్ కొరకు పురుషులతోపాటు సమానంగా డ్రైవింగ్లోను అంతర్జాతీయ ఏరోప్లేన్ నడపడం లోనూ అన్నిటిలోనూ మహిళ ఒక సాధికారతగా చెప్పుకోవచ్చు మహిళ ఆమె 9 నెలల నవమాసాలు మోసి బిడ్డను కానీ భూమిపైన తన ఆడబిడ్డలను పుట్టిన కొడుకా ఎంతో ఆపాయతగా చూసుకునే బాధ్యత అమ్మది మహిళా అనగా బయట తిరుగుతే సమాజానికి ఎంతో చెడ్డ పేరు అని పెద్దలు అంటారు కానీ మహిళలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన వారు ఎంతో పరిజ్ఞానం పెంచుకొని ప్రయాణం సాగే విధంగా ఉంటారని తెలిపారు అదేవిధంగా మహిళ ఒక వృక్షం లాంటిది మహిళలు ఎదుగుదలకు ప్రోత్సహించాలి తల్లిదండ్రులు ఇది ఒక నిజం ఎందుకంటే నాతో తోటి నా కుమార్తెలు కూడా నేను ఆ విధంగానే పిలుస్తాను అని మండల మహిళా సమితిలో ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొల్లవరం సుభద్రమ్మ లక్ష్మీదేవి ద్వారం తిరుపతమ్మ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎల్లమ్మ లలితమ్మ పొదుపు ఆఫీసర్లు ఏపిఎం నాగరాజు సీసీలు మహబూబ్, చెన్నయ్య మరియు పొదుపు సంఘాల పని చేసే మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మేధా జూనియర్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం

మైదుకూరు పల్లె వెలుగు మార్చి : 8 మైదుకూరు మేధా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కళాశాలలపై జిల్లా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.. రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్( %=ూా%) డిమాండ్.... ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో బస్టాండ్ అపోజిట్ సెంటర్లో ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలివిడిగా అపార్ట్మెంట్లో కింద షాపింగ్ కాంప్లెక్స్ లో పైన కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఎటువంటి వసతులు కల్పించకుండా ఇరుకు గదులలో కళాశాలలు ఏర్పాటు చేసుకొని విచ్చలి విడిగా విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా వారి ఇష్టానుసారంగా కళాశాల ఏర్పాటు చేసుకొని ధనార్జన ధ్యేయంగా చేసుకొని వారి ఇష్టానుసారంగా కళాశాల నడుపుతూ విద్యార్థుల వారి మానసిక ఆనందాలను పక్కనపెట్టి వారిని నాలుగు గోడల మధ్య విద్యను అభ్యసిస్తున్న ఈ కళాశాల యజమాన్య గత కొన్ని సంవత్సరాలుగా చలామనవుతూ విచ్చలవిడిగా ఎటువంటి పార్కింగ్ ప్లేస్ కానీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ గాని లేకుండా వ్యవహరిస్తూ విద్యార్థుల దగ్గర ఓన్లీ విద్య అనే ఆరోపణతో వారిని నాలుగు గోడల మధ్య ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదేవిధంగా ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా ఓన్లీ చదువే అనే భావనతో విద్యార్థులను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే జిల్లా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఈ కళాశాల యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.....

## నంద్యాల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు ):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ రేంజ్ డిఐజి కోయ. ప్రవీణ్ ,నంద్యాల ఇంచార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనలతో జిల్లా పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్, జిల్లా సాయుధబలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ అధికారి సునీత , నిర్మల జయరాం హాజరై ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో మహిళ సాధికారిక గురించి వ్యాసరచన ,వక్తృత్వ, చిత్రలేఖనం మొదలగు పోటీలలో మొదటి,రెండవ,తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అందరికీ అంతర్జాతీయ "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని మన పురాణాలు చెబుతున్నాయి. ఇన్స్పెక్టర్లు జయరాములు, రమేష్ కుమార్, కంబగిరి రాముడు మోహన్ రెడ్డి ,సూర్య మౌళి, సుధాకర్ రెడ్డి ,ఇస్మాయిల్ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**రాయలసీమ సమగ్ర అభివృద్ధి, వెనుకబాటుకు కారణం పై మార్చి 9న పొద్దుటూరు పట్టణంలోని స్థానిక శారదా కాలేజ్ నందు ఉమ్మడి కడప జిల్లా చర్చా వేదికను జయప్రదం చేయండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపు)**



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 8 రాయలసీమ ప్రాంత అభివృద్ధి వెనుకబాటుకు కారణం తదితర అంశాలపై మార్చి నెల 9వ తేదీన అనగా రేపు పొద్దుటూరు పట్టణంలోని స్థానిక శారదా కాలేజ్ నందు జరగబోయే ఉమ్మడి కడప జిల్లా స్థాయి చర్చ వేదిక రాజకీయాలకతీతంగా రైతు, నిరుద్యోగ యువత, కవులు రచయితలు మేధావులు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులందరూ కుల, మతాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపునిస్తూ... ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు, ప్రస్తుతం రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పాలిస్తున్న,గత 40 సంవత్సరాలుగా పాలించిన వారు 90 శాతం రాయలసీమ ప్రాంత రాజకీయ నాయకులైన నీలం సంజీవరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్టీ రామారావు, వైయస్.రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి వంటి వారు ఈ ప్రాంతం నుంచి ఎన్నికై పాలించిన రాయలసీమ అభివృద్ధి విషయంలో ఏ విభాగంలో కూడా 20% కూడా జరగలేదని రాయలసీమ ప్రాంతంలో రాజకీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రాంత సమస్యలను వారి భవిష్యత్తు ఎన్నికల కోసం ఉపయోగించుకుని ఉద్యమించడం, అధికారంలోకి వస్తూనే వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత సమస్యలను గాలికి వదిలి వేయడం జరుగుతా ఉందని ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిధులన్నీ కూడా హైదరాబాద్ అభివృద్ధికి వినియోగిస్తే రాష్ట్రం విడిపోయిన తర్వాత గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖపట్నం, కోస్తా ప్రాంత అభివృద్ధికి వినియోగిస్తే గతము,ఇప్పుడు పాలిస్తున్న చంద్రబాబు గారు అమరావతి, పోలవరం తప్ప రాయలసీమలో ప్రాంతంలో పెండింగ్లో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గాని,నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించే ఫ్యాక్టరీల విషయంలో గాని ఇతర మౌలిక వసతుల అభివృద్ధిలోఏ విషయంలో కూడా నిధుల కేటాయింపునకు దృష్టి సారించడం లేదని ప్రస్తుత ప్రభుత్వం రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రాయలసీమ ప్రాంత జిల్లా కేంద్రాలలో ఉన్నటువంటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వంటి రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయలను కూడా అమరావతికి తరలించి మరింత వెనుకబాటుకు ప్రయత్నిస్తున్న ఈ తరుణంలో ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజానికం రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఐక్యమై సమస్యల పరిష్కారం కోసం, ఈప్రాంత అభివృద్ధి కోసం ఉద్యమించాలని , రాయలసీమ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజలకు అందించిన సంక్షేమం అభివృద్ధి గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజిగుంట నాగరాజు తో పాటు ప్రవీణ్, భాష, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం

**మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు : జిల్లా కలెక్టర్**

**మహిళలు ఆర్థికంగా ఎదిగాలి : ఎం.ఎల్.ఏ ఆరని శ్రీనివాసులు**

**మహిళలు ఆర్థిక స్వావలంబన,లింగ సమానత్వం, మహిళా సాధికారిత దిశగా ముందడుగు వేయాలి: నగరపాలక కమిషనర్ మౌర్య**

తిరుపతి, చీఫ్ బ్యూరో మార్చి 08 పల్లె వెలుగు మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక తిరుపతి పట్టణం లోని కచ్చప్పి ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా ఎస్.వేంకటేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, మరియు ప్రవేశపెడుతున్న పథకాలు అందరికీ తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నేడు జిల్లాలో అట్టహాసంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాదాపు 30 ఏళ్ల కిందట మహిళలు ఆర్థికంగా ఎదిగేలా డ్వాక్రా సంఘాలను ప్రవేశ పెట్టారని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తూ వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు అతి పెద్ద నెట్ వర్క్ గా రూపుదిద్దుకొని ప్రపంచ దేశాలు సైతం దీనిని అవలంబించేలా పలు దేశాలు మన దేశం వైపు చూసేలా మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన%శీ%దుకు గర్వకారణంగా ఉందని అన్నారు. జిల్లాలో అన్ని రకాల వయస్సు గల మహిళలకు 60% పెన్షన్ పంపిణీ అందిస్తున్నారని, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ద్వారా అధిక సంఖ్యలో బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మన జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ,బాల్య వివాహాల శాతం ఎక్కువగా ఉందని, నివారణ దిశగా జిల్లా యంత్రాంగం కాకుండా, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వారికి వారే మార్పు తీసుకు వచ్చేలా వారి వంతు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టసభల్లో, పలు రంగాల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పిస్తున్నదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇదివరకు విద్యారంగంలో అక్షరాస్యత శాతం ఆడవారి కంటే మగవారి శాతం ఎక్కువగా ఉండేదని, కానీ ఇప్పుడు పరిశీలిస్తే మగవారి కంటే ఆడవారి శాతం ఎక్కువగా ఉందనీ తెలిపారు. జిల్లాలో ఇటీవల పరిశీలిస్తే కొన్ని పరిశ్రమలలో, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో పనితనంలో మగవారి కంటే ఆడవారే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఇది ఒక మంచి శుభపరిణామం అని అన్ని రంగాలలో మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. తిరుపతి నియోజక వర్గ శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ... నేడు మహిళా ఔన్నత్యాన్ని పెంపొందించేలా ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవ జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి మహిళలు కూడా నేడు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, రాష్ట్రంలో కూడా మహిళలు చట్టసభల్లో , వివిధ రంగాలలో రాణించేలా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే మహిళలకు పురుషులతో సమానంగా సమాన హక్కులు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు పలు విభాగాల్లో చాలా కష్టపడుతున్నారని, వారి ఎదుగుదలను గుర్తించి ప్రోత్సహించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. నేడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, మహిళలందరూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నగరపాలక కమిషనర్ మౌర్య మాట్లాడుతూ .. మహిళా సాధికారత, సమానత్వం కోసం నాడు స్వతంత్ర సమరయోధులు అయినటువంటి రాజా రామ్మోహన్ రాయ్,మహాత్మ గాంధీ తో పాటు మహిళలయినటువంటి సరోజినీ నాయుడు, సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్టే ప్రతి మహిళ వెనుక పురుషులు ఉంటారని అన్నారు. ప్రతి మహిళ ఇంకో మహిళను ప్రోత్సహిస్తూ రాగ ద్వేషాలు లేకుండా ఒకరికొకరు



సహకరిచుకుంటూ ఎదగాలని సూచించారు. ఆర్థిక స్వతంత్రం, సొంతంగా నిర్ణయాలు తీసుకున్నప్పుడే ప్రతి మహిళ వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలని ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు.

బి.సి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ఆనాడు ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొట్ట మొదటిసారిగా మహిళలు ఆర్థికంగా ఎదిగేలా మహిళా రిజర్వేషన్లు కల్పించి వారు ఎదుగుదలను ప్రోత్సహించారని అన్నారు. ఆస్తిలో కూడా సమాన హక్కు వచ్చేలా పలు చర్యలు తీసుకున్నారని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా భారతదేశ చరిత్రలోనే మహిళల కోసం ప్రత్యేకంగా తిరుపతిలో మహిళా విశ్వవిద్యాలయం నెలకొల్పారని అన్నారు. స్వశక్తితో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశంతో మహిళా ప్రాంగణం నెలకొల్పారు. తారక రామారావు మహిళల అభ్యున్నతికి వినలేని కృషి చేసారని అన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ మాట్లాడుతూ .. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ .. మహిళలు పలు రంగాల్లో అభివృద్ధి చె%శీ%దేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని ప్రతి మహిళ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం పరుచుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. ఆ భగవంతుడు ఆశీస్సులు మీ పై ఉండాలని అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు మరియు పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు, స్వయం సహాయక మహిళలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మోమెంటులు, శాలువాలు కప్పి సత్కరించారు. డిఆర్డిఏ తరపున ఉన్నతి, బ్యాంకు లింకేజ్ పి ఎం ఏ జే ఏ వై చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి , అ సిడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహర్ ఆచారి, డి.ఎస్.పి శ్రీలత, మాజీ ఎం.ఎల్. ఏ సుగుణమ్మ, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, మహిళా సంఘాలు, సిడిపిఓ లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కర్నూలు పల్లె వెలుగు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళలందరూ చాలా ఆరోగ్యంగా ధైర్యంగా ఉండాలని సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని వారు ఆయురారోగ్యాలతో వారి కుటుంబ్బాన్ని మరియు పిల్లలను తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడేలా తయారు చేస్తారు అని మహిళలందరూ కూడా కలిసికట్టుగా ఉండి ఎన్నో విజయాలు సాధించాలని తెలియజేశారు ముఖ్య గా కుటుంబంలో కీలక పాత్ర మహిళలు కాబట్టి ఇంటా బయట ఎన్నో సమస్యలతో కూడుకున్న పనులను చక్కబెట్టుకొని ఎంతో కష్టపడుతున్నారు అని మహిళలు ధైర్యంగా ఉండాలని మహిళల మీద ఎన్నో అరాచకాలు జరుగుతున్నా కూడా అన్ని రంగాలలోనూ ముందుండి ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని ఇటు సమాజం లోను మరియు ఇంటి బాధ్యతలను స్వీకరిస్తూ అనేక రంగాలలో ముందడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని వారందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ ని డాక్టర్ ఉమా ని మరియు పరిపాలన అధికారి అరుణ సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## నేటి బాలికలైన విద్యార్థులే రేపటి మహిళలు :డీఎస్పీ ప్రమోద్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం కడప రోడ్డు లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, సైకాలజిస్ట్ తిరుపతి ఐఐటి నీరజ, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా, అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పిరదోస్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ శారా మేరీ విజయ్ కుమారి, వృక్షయజ్ఞం సేవ కమిటీ అధ్యక్షురాలు లావణ్య లు ముఖ్య అతిథులుగా హాజరైయారు. ఈ సందర్భంగా డి ఎస్ పి ప్రమోద్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నా నన్నారు. భారత దేశం లో మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారన్నారు. మహిళా సాధికారతకు మార్పు మొదట కుటుంబ వ్యవస్థలో రావాలన్నారు. అబ్బాయి, అమ్మాయి లను సమానంగా ఒకే విధంగా చూడటం రావాలని, అన్ని విషయాలలో అసమానతలు లేకుండా చూడాలన్నారు. అలాగే విద్య సంస్థల్లో ఉపాధ్యాయులు అబ్బాయి, అమ్మాయిల ఆలోచన పరిధిని గమనించి జనరల్ ఈక్వాలిటి బావనను పెంపొందించాలన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలు కాబట్టి విద్యార్థినుల లో మనోధైర్యం, ఆత్మ విశ్వాసం, జీవితం లో సాధించాలన్న బావన వారిలో పెంపొందించాలని ఆయన తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోలీస్ మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్స్, గిఫ్ట్ ప్రధానం చేసి, మహిళలను ఘనంగా సన్మానించారు.





## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాలేము ప్రార్థన మందిరం లో మహిళలకు చీరల పంపిణీ

**రుద్రవరం ప్రతినిధి మార్చి 8 పల్లె వెలుగు** మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీలోని షాలేముప్రార్థన మందిరం లో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రార్థన మందిరం కార్యనిర్వాహకుడు పేరు సోముల సుదర్శన్ తమ కుటుంబ సభ్యులతో కలిసి నంద్యాల గుడ్ షెపర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ జస్వింత సమక్షంలో ఉపాధ్యాయినీల బృందం అందరూ కలిసి సుమారు 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళలు దేనిలోనూ తక్కువ



కాదని, లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలు ఈ వేడుకను జరుపుకుంటారన్నారని తెలిపారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మహిళలే అని, మహిళలు అన్ని రంగాలలో సగం అంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ లలో విజయాలు సాధిస్తు ప్రపంచవ్యాప్తంగా మహిళలు గుర్తింపు పొందారని ఆమె అన్నారు. గుడ్ షెఫర్డ్ పాఠశాల కోఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళల దినోత్సవం జరుపుకుంటున్నాము వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వేడుకనే మహిళా దినోత్సవం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ పాఠశాల ఉపాధ్యాయులు. రుద్రవరం ఎస్సీ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనం కమిషనర్ పి కిషోర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కే రామలింగారెడ్డి కమిషనర్ కిషోర్ కుమార్ అంగన్వాడి వర్కర్స్ పట్టణ ఐక్య సంఘాల మహిళలు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారని అందులో భాగంగా నేడు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని లింగ సమానత్వము పురుషులతో సమానంగా వేదనము గుర్తింపు విలువ ఇవ్వాలన్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని ఆర్థిక స్వాతంత్రము స్వావ లంబనే కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనం కమిషనర్ పి కిషోర్ అన్నారు అన్నారు డాక్టర్ సుజాత విద్యాసాగర్ బాలస్వామి తదితరులు ప్రసంగించారు ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు






## నంద్యాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** నంద్యాల లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షాజహాన్ బేగం తాను వేసిన ఆర్ట్ ఫోటోను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ కు ఫోటోను బహుకరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా తన కుటుంబ నిర్వహణలో ఆది పరాశక్తి అని తన యొక్క శక్తిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే మహిళలు సాధించలేనిది ఏమీ లేదని, తను ఒక అమ్మగా, కూతురిగా అత్తగా, కోడలిగా బాధ్యతలు గుర్తెరిగి తన యొక్క స్థానాన్ని సక్రమంగా భర్తీ చేసుకోగలిగితే ప్రతి కుటుంబం ఒక నందనవనమే అవుతుందన్నారు. నంద్యాల జిల్లాలో ఉండే మహిళలకు కలెక్టర్ మేడం మంచి ఆదర్శం అని మహిళలకు సహాయ సహకారాలు ఎంతో అవసరమని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మేడంను కోరడమైనది. కలెక్టర్ మేడం స్పందించి తప్పకుండా చేస్తాను హామీ ఇవ్వడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### ఉలిందకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ధనుంజయ

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 44లో ఫ్లై ఓవర్ కు దగ్గర్లో కర్నూల్ వైపు నుండి వెల్దుర్తికి తండ్రి కొడుకులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతపడంతో డివైడర్ కు గుద్దుకొని కిందపడ్డారు. తండ్రి అక్కడికక్కడే మృతి చెందగా కుమారునికి గాయాలయ్యాయి, వివరాల్లోకెళ్తే మృతుడు తండ్రి ఎల్ల మద్దయ్య (55) కుమార్ పేరు ఎల్ల స్వాములు వెల్దుర్తి కి చెందినవారుగా గుర్తించారు. ఉలిందకొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలించారు. ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జలాధివాసం వీడుతున్న సంగమేశ్వరాలయం

**కొత్తపల్లి: పల్లె వెలుగు** సప్తనది సంగమ ప్రాంతంలో కృష్ణాతీరంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనదిసంగమేశ్వరాలయం పూర్తిగా జలాధీవాసం వీడుతూ కృష్ణాజలాలనుంచి బయల్పడుతుంది. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం శనివారం 885 అడుగుల నుంచి 846 అడుగులకు చేరుకుంది. దీంతో సప్తనది సంగమేశ్వరాలయం పురాత కట్టడాలు పూర్తిగా బయల్పడుతున్నాయి. ఆలయ గోపురం, మంటప భాగం, ఆలయ ముఖ మండపం పూర్తిగా బయటపడుతుంది. మరో నాలుగు అడుగుల మేర నీటి మట్టం తగ్గితే ఆలయం పూర్తిగా బయటపడి భక్తులు పూజలు చేసుకొనేందుకు వీలుగా ఉంటుంది.దీంతో ఆలయాన్ని సందర్శించేందుకు తెలంగాణ నుంచి మరబోట్లలో వచ్చి ఆలయం చుట్టూ తిరుగుతూ మరబోట్లలో చెక్కర్లు కొడుతున్నారు.



## అహోబిలం లో వైసీపీ చేసిన అభివృద్ధి తప్ప టిడిపి చేసింది ఏమి లేదు.

### మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8, పల్లె వెలుగు** అహోబిలం పుణ్యక్షేత్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప టిడిపి ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి పేర్కొన్నారు. శనివారం అహోబిలం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను వైసీపీ నాయకులతో ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అహోబిలం లో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు అంతు లేకుండా పోయిందన్నారు. గత వారం లో స్థానిక ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం పూర్తిగా దోచుకుందని, అహోబిలానికి ఏమైనా చేసింది వుంది అంటే అది నేనే చేశానని ఆమె మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. 2019 వరకు మంత్రిగా వుండి కనీసం అహోబిలానికి రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చాక అహోబిలానికి రోడ్డు మేము వేపించడం జరిగిందన్నారు. అహోబిలం ఎంట్రన్స్ నుండి వున్న సి సి రోడ్డు కూడా మేము అధికారం లో వున్నప్పుడు వేసినవే నని ఆయన స్పష్టం చేశారు. అలాగే లోకల్ గా సంబంధం లేని వ్యక్తి వచ్చి అహోబిలంలో కమిషన్లు ఇవ్వాలంటూ వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం ప్రతిష్టకు భంగం కలిగించే పనులు ఎవరైనా చేస్తే సహించేది లేదని ఆయన తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటూ చెప్పుకొచ్చిన పవన్ కళ్యాణ్ అహోబిలం వైపు చూడు ఒకసారి ఏం జరుగుతుందో మీకే తెలుస్తుంది అంటూ సూచించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి అంబటి మహేశ్వర్ రెడ్డి నాసారి వెంకటేశ్వర్లు నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ పండుగ సమీపిస్తున్న కమిటీ రోడ్డు ఈద్గా ను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 8** ఈద్గా ను పరిశీలించి, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం, మైనార్టీ లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ డిఇఇ ని ఆదేశించారు. అలాగే ఈద్గా దగ్గర డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా నెల రోజులపాటు అత్యంత నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది. రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుంది. కఠిన ఉపవాస దీక్ష ఆచరిస్తూ, దైవ చింతనతో గడిపే ఈ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేస్తారు.

"వారికి అల్లాహ్ దీవెనలు లభించాలి"అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ, ఏఇ, ముస్లిం, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల అభివృద్ధిలో నాణ్యతలో ఎక్కడా రాజీకి తావులేదు

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**కడప, చీఫ్ బ్యూరో మార్చి 08: పల్లె వెలుగు** రోడ్ల అభివృద్ధి లో, నాణ్యతలో ఎక్కడా రాజీకి తావులేదని.. అధికారులు చిత్తశుద్ధితో పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం కడప జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డికి స్థానిక కడప ఆర్ %డ% బీ గెస్ట్ హౌస్ లో జిల్లా ఆర్ %డ% బీ శాఖ ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా జిల్లాలో రోడ్ల అభివృద్ధి పనులు %-% గుంతల రహిత రోడ్ల మరమ్మతులు పనులుపై మంత్రి ఆర్ %డ% బీ శాఖ అధికారులను ఆరా తీశారు.. కడప జిల్లా పరిధిలో గుంతల రహిత రోడ్ల కార్యక్రమంలో భాగంగా 219 పనులు గాను 35 కోట్లు కేటాయించగా, 97% పనులు ఇప్పటి వరకు పూర్తి చేసినట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. అలాగే కడప బైపాస్ కు 14 కిలోమీటర్లు గుంతలు పూడ్చడానికి ఒప్పందం పూర్తయినట్లు, త్వరలోనే పనులు ప్రారంభించి 10 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలియజేశారు. అలాగే ఇర్ ఖాన్ సర్కిల్ నుండి ఊట్కూరు (%=ాదీ%) వరకు 6 కి.మీ గుంతలు పుడ్చే పనులు ప్రారంభించినట్లు తెలియజేశారు.. త్వరలోనే 100% గుంతల రహిత జిల్లాగా మారుస్తామని అధికారులు మంత్రి తెలియజేశారు.. రోడ్ల అభివృద్ధి కార్యక్రమాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, సకాలంలో బిల్లులు అప్లోడ్ చేసి కాంట్రాక్టర్ లకు చెల్లింపులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించడం జరిగింది..



## మహిళా వృద్ధి దేశాభివృద్ధి..

**నంద్యాల ప్రతినిధి. మార్చి 08 . పల్లె వెలుగు** నంద్యాలలోని న్యూక్లియస్ కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల డైరెక్టర్లు మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తగా రచయిత కొప్పుల ప్రసాద్ పాల్గొని నేడు "మహిళా వృద్ధి దేశాభివృద్ధి" అని నేడు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నప్పటికీ సమాజంలో వివక్షత ఇంకా ఎదుర్కొంటున్నారని వారిపై అత్యాచారాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని చెప్పారు . డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ సహనంలో భూదేవితో సమానమని ఏ రంగం విజయం సాధించాలన్నా మహిళల చేతుల్లోనే ఉందని కొనియాడారు. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ఎదగాలని వారి శ్రమకు విలువ కట్టలేం చెప్పారు.అనంతరం కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలు ప్రియాంకను సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**బనగానపల్లె మార్చి 8 పల్లె వెలుగు** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కోవెలకుంట పట్టణంలోని ఇండియన్ డాక్టర్స్ వారి శ్రీ గాయిత్రి విద్య మందిరం ఉన్నత పాఠశాల నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు, ఘనం గా ఆటల పోటీలు, క్విజ్, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత గురించి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కృష్ణప్రియ , వివరించారు %అ%తల్లీదండ్రులు, ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.



## తెర్నేకల్ గ్రామం లో ఆర్డిటి వారు మరియు సర్పంచ్ అరుణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**పల్లె వెలుగు అగ్రికల్చర్స్ రిపోర్టర్ మార్చి 8:-** తెర్నేకల్ గ్రామం లో ఆర్డిటి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ పాల్గున్నారు. మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీ లేనిదే ఈ సృష్టే లేదు అన్నారు. 1908 సంవత్సరం లో న్యూయార్క్ దేశంలో దుస్తులు తయారు చేసే కంపినిలో దారిదాపు 15 వేల మహిళా కార్మికులు పనిచేసే వారు అని వారు పురుషులతో సమానంగా గౌరవ వేతనం ఇవ్వాలి అని ఎన్నో పోరాటాలు చేసారు. ఒక్కో దేశంలో ఒక్కో తేదీలో మహిళ దినోత్సవం ను నిర్వహించేవారు అని, 1975 వ సంవత్సరం లో మార్చి 8 వ తేదీ నా ఐక్య రాజ్యసమితి లో 200 దేశాలలోని మహిళా నారిమానులు పాల్గొని అన్ని రంగాలలో మహిళ లకు సమాన హక్కు కలిపించాలి అని నినాదాలు చేసిన దినం అయినందున ఐక్యరాజ్యాసమితి వారు మార్చి 8 ని అంతర్జాతీయ మహిళ దినోత్సవం గా జరుపుకోవాలని అని ప్రకటించారు. అంతే గాక మన దేశ వీర మహిళలు సావిత్రి బాయ్, దుర్గా దేశ్ ముక్ లాంటి వీర మహిళ ల త్యాగం కుడా ఉంది అని గ్రామ సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆర్డిటి లీడర్ చిన్న ఓబులేసు, నరసప్ప,ఆర్థిటి పొదుపు సంఘంలా మహిళలు, మాణిక్యమ్మ, సుగుణ, ఆనందమ్మా, మార్థమ్మ, మరియు గ్రామ ప్రజలు నాగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కుప్పం పల్లె వెలుగు మార్చి 8 :** చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని విమెన్ ఏంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాల ఫార్మా కాలేజీ విభాగానికి చెందిన డాక్టర్ మోహన రూప, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ దినోత్సవం ప్రధానంగా లింగ వివక్షను తగ్గించడానికి, మహిళల సాధికారతను పెంచడానికి, సమాన అవకాశాలను కల్పించడానికి, ఆర్థిక రాజకీయ, సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మహిళల దినోత్సవం నిర్వహించబడుతుందన్నారు . బీసీఎన్ విద్యాసంస్థల అధినేత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో కార్మిక ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎం సునీల్ రాజ్ మాట్లాడుతూ సమాజంలో మహిళల స్థాయిని పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ప్రజలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ కోదండ రామయ్య, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్స్ వి సత్యవాణి, జీకే జ్యోతి, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఒకే సారి రెండు దేవాలయాలలో హుండీలు చోరీ.

**రుద్రవరం ప్రతినిధి మార్చి 8 పల్లె వెలుగు** మండలంలోని పలు దేవాలయాలలో వరసగా హుండీలు చోరీకి గురవుతు న్నాయి. గత నెల రోజుల క్రితం కోటకొండ గ్రామంలో ఉన్న మారెమ్మ గుడిలో, ఆర్ నాగలవరం గ్రామంలోని నాగార్ప మ్మ ఆలయంలో, నరసాపురం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటనలు మరవకముందే మండల కేంద్రం రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో ఉన్న బ్రహ్మంగారి గుడి, పక్కనే ఉన్న సాయి గుడిలో గల కాశిరెడ్డి నాయన గుడిలో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి తలుపులకు ఉన్న తాళాలను పగలగొట్టి గుడిలో ఉన్న హుండీలను దొంగతనంగా తీసుకొని వెళ్లినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మంగారి గుడిలో ఉన్న హుండీని పగలగొట్టి అందులో ఉన్న నగదును, భక్తులు వేసిన కానుకలను తీసుకొని వెళ్ళినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే సాయి గుడిలో గల కాశిరెడ్డి నాయన గుడిలో ఉన్న హుండీ నీ దొంగతనంగా తీసుకొని వెళ్ళినట్లు నిర్వాహకులు తెలిపారు. దేవాలయాలలో వరుసగా దొంగతనాలు జరుగుతూ ఉండడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## నేటి బాలికలైన విద్యార్థులే రేపటి మహిళలు :డీఎస్పీ ప్రమోద్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం కడప రోడ్డు లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, సైకాలజిస్ట్ తిరుపతి ఐఐటి నీరజ, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా, అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పిరదోస్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ శారా మేరీ విజయ్ కుమారి, వృక్షయజ్ఞం సేవ కమిటీ అధ్యక్షురాలు లావణ్య లు ముఖ్య అతిధులుగా హాజరైయారు. ఈ సందర్భంగా డి ఎస్ పి ప్రమోద్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నా నన్నారు. భారత దేశం లో మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారన్నారు. మహిళా సాధికారతకు మార్పు మొదట కుటుంబ వ్యవస్థలో రావాలన్నారు. అబ్బాయి, అమ్మాయి లను సమానంగా ఒకే విధంగా చూడటం రావాలని, అన్ని విషయాలలో అసమానతలు లేకుండా చూడాలన్నారు. అలాగే విద్య సంస్థల్లో ఉపాధ్యాయులు అబ్బాయి, అమ్మాయిల ఆలోచన పరిధిని గమనించి జనరల్ ఈక్వాలిటి బావనను పెంపొందించా లన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలు కాబట్టి విద్యార్ధినుల లో మనోధైర్యం, ఆత్మ విశ్వాసం, జీవితం లో సాధించాలన్న బావన వారిలో పెంపొందించాలని ఆయన తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్ధి నులకు బహుమ తులు ప్రధానం చేశారు. అలాగే పోలీస్ మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్స్, గిఫ్ట్ ప్రధానం చేసి, మహిళలను ఘనంగా సన్మానించారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాలేము ప్రార్ధన మందిరం లో మహిళలకు చీరల పంపిణీ

**రుద్రవరం ప్రతినిధి మార్చి 8 పల్లె వెలుగు** మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీలోని షాలేముప్రార్ధన మందిరం లో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రార్ధన మందిరం కార్యనిర్వాహకుడు పేరు సోముల సుదర్శన్ తమ కుటుంబ సభ్యులతో కలిసి నంద్యాల గుడ్ షెఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ జస్వింత సమక్షంలో ఉపాధ్యాయినీల బృందం అందరూ కలిసి సుమారు 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళలు దేనిలోనూ తక్కువ



కాదని, లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలు ఈ వేడుకను జరుపుకుంటారన్నారని తెలిపారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మహిళలే అని, మహిళలు అన్ని రంగాలలో సగం అంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ లలో విజయాలు సాధిస్తు ప్రపంచవ్యాప్తంగా మహిళలు గుర్తింపు పొందారని ఆమె అన్నారు. గుడ్ షెఫర్డ్ పాఠశాల కోఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళల దినోత్సవం జరుపుకుంటున్నాము వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వేడుకనే మహిళా దినోత్సవం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ పాఠశాల ఉపాధ్యాయులు. రుద్రవరం ఎస్సీ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనం కమిషనర్ పి కిషోర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కే రామలింగారెడ్డి కమిషనర్ కిషోర్ కుమార్ అంగన్వాడి వర్కర్స్ పట్టణ ఐక్య సంఘాల మహిళలు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారని అందులో భాగంగా నేడు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని లింగ సమానత్వము పురుషులతో సమానంగా వేదనము గుర్తింపు విలువ ఇవ్వాలన్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని ఆర్థిక స్వాతంత్రము స్వావ లంబనే కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనం కమిషనర్ పి కిషోర్ అన్నారు అన్నారు డాక్టర్ సుజాత విద్యాసాగర్ బాలస్వామి తదితరులు ప్రసంగించారు ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు







## అహోబిలం లో వైసీపీ చేసిన అభివృద్ధి తప్ప టిడిపి చేసింది ఏమి లేదు.

### మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 8, పల్లె వెలుగు** అహోబిలం పుణ్యక్షేత్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప టిడిపి ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి పేర్కొన్నారు. శనివారం అహోబిలం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను వైసీపీ నాయకులతో ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అహోబిలం లో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు అంతు లేకుండా పోయిందన్నారు. గత వారం లో స్థానిక ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం పూర్తిగా దోచుకుందని, అహోబిలానికి ఏమైనా చేసింది వుంది అంటే అది నేనే చేశానని ఆమె మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. 2019 వరకు మంత్రిగా వుండి కనీసం అహోబిలానికి రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చాక అహోబిలానికి రోడ్డు మేము వేపించడం జరిగిందన్నారు. అహోబిలం ఎంట్రన్స్ నుండి వున్న సి సి రోడ్డు కూడా మేము అధికారం లో వున్నప్పుడు వేసినవే నని ఆయన స్పష్టం చేశారు. అలాగే లోకల్ గా సంబంధం లేని వ్యక్తి వచ్చి అహోబిలంలో కమిషన్లు ఇవ్వాలంటూ వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం ప్రతిష్టకు భంగం కలిగించే పనులు ఎవరైనా చేస్తే సహించేది లేదని ఆయన తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటూ చెప్పుకొచ్చిన పవన్ కళ్యాణ్ అహోబిలం వైపు చూడు ఒకసారి ఏం జరుగుతుందో మీకే తెలుస్తుంది అంటూ సూచించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి అంబటి మహేశ్వర్ రెడ్డి నాసారి వెంకటేశ్వర్లు నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నంద్యాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** నంద్యాల లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షాజహాన్ బేగం తాను వేసిన ఆర్ట్ ఫోటోను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ కు ఫోటోను బహుకరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా తన కుటుంబ నిర్వహణలో ఆది పరాశక్తి అని తన యొక్క శక్తిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే మహిళలు సాధించలేనిది ఏమీ లేదని, తను ఒక అమ్మగా, కూతురిగా అత్తగా, కోడలిగా బాధ్యతలు గురైరిగి తన యొక్క స్థానాన్ని సక్రమంగా భర్తీ చేసుకోగలిగితే ప్రతి కుటుంబం ఒక నందనవనమే అవుతుందన్నారు. నంద్యాల జిల్లాలో ఉండే మహిళలకు కలెక్టర్ మేడం మంచి ఆదర్శం అని మహిళలకు సహాయ సహకారాలు ఎంతో అవసరమని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మేడంను కోరడమైనది. కలెక్టర్ మేడం స్పందించి తప్పకుండా చేస్తాను హామీ ఇవ్వడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### ఉలిందకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ధనుంజయ

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 44లో ఫ్లై ఓవర్ కు దగ్గర్లో కర్నూల్ వైపు నుండి వెల్దుర్తికి తండ్రి కొడుకులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతపడంతో డివైడర్ కు గుద్దుకొని కిందపడ్డారు. తండ్రి అక్కడికక్కడే మృతి చెందగా కుమారునికి గాయాలయ్యాయి, వివరాల్లోకెళ్తే మృతుడు తండ్రి ఎల్ల మద్దయ్య (55) కుమార్ పేరు ఎల్ల స్వాములు వెల్దుర్తి కి చెందినవారుగా గుర్తించారు. ఉలిందకొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జలాధివాసం వీడుతున్న సంగమేశ్వరాలయం

**కొత్తపల్లి: పల్లె వెలుగు** సప్తనది సంగమ ప్రాంతంలో కృష్ణాతీరంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనదిసంగమేశ్వరాలయం పూర్తిగా జలాధీవాసం వీడుతూ కృష్ణాజలాలనుంచి బయల్పడుతుంది. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం శనివారం 885 అడుగుల నుంచి 846 అడుగులకు చేరుకుంది. దీంతో సప్తనది సంగమేశ్వరాలయం పురాత కట్టడాలు పూర్తిగా బయల్పడుతున్నాయి. ఆలయ గోపురం, మంటప భాగం, ఆలయ ముఖ మండపం పూర్తిగా బయటపడుతుంది. మరో నాలుగు అడుగుల మేర నీటి మట్టం తగ్గితే ఆలయం పూర్తిగా బయటపడి భక్తులు పూజలు చేసుకొనేందుకు వీలుగా ఉంటుంది.దీంతో ఆలయాన్ని సందర్శించేందుకు తెలంగాణ నుంచి మరబోట్లలో వచ్చి ఆలయం చుట్టూ తిరుగుతూ మరబోట్లలో చెక్కర్లు కొడుతున్నారు.



## వైసిపి పాలనలో బనగానపల్లెలో అరాచకం

**బనగానపల్లె మార్చి 8 పల్లె వెలుగు** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బనగానపల్లె నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగిందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కాట్రేడ్డిరెడ్డి మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో అరాచకాలు అక్రమాలు జరిగాయని అన్నారు.ఆడవారిపై దాడులు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.దుర్మార్గపు పాలన దోపిడి వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సాధ్యపడిందని ఇప్పుడు కూడా సొంత పత్రికల్లో వార్తలు రాయిస్తూ మా మీద రుద్దితే ఎలాగని అన్నారు అదేవిధంగా రవ్వలకొండ పై మట్టి మాఫియా లాంటి వాటిని ప్రోత్సహించింది అప్పటి అధికార పార్టీ వారు కాదా అని ప్రశ్నించారు ఆ సమయంలో అవుకు మండలంలో పాల వ్యాపారి టిడిపి సానుభూతిపరుడని భావించి నాటు సారా పాల క్యానులలో పెట్టి కేసు నమోదు చేయించి సబ్ జైల్ పంపింది మీరు కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నటువంటి మహిళా అని చూడకుండా దాడికి పాల్పడి దుర్మార్గం ఒడికట్టుకున్న మీరు నీతులు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అడ్డం వచ్చిన వారిని, ప్రశ్నించిన వారిని నచ్చని వారిని చిత్రహింసలు పెట్టింది వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్న విషయం అందరికీ తెలుసునన్నారు. కార్యకర్తలకు ఒక న్యాయం వైసిపి పార్టీ కుటుంబ సభ్యులకు మరొక న్యాయమా అని కాట్రేడ్డి మల్లికార్జున్ రెడ్డి అన్నారు అధికారం లేకొచ్చాక ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పంపిణీ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఉచిత సిలిండర్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. .ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు 12 వార్డ్ మెంబెర్ కలాం,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీం బాబు,మైనారిటీ నాయకులు నియజీ పాల్గొన్నారు..



## అన్నదాన కార్యక్రమం చల్లా రాజగోపాల్

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి :8** ప్రొద్దుటూరు టౌన్ అన్వర్ హోల్ దగ్గర మైదుకూరు రోడ్డు లో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును చల్ల రాజగోపాల్ యాదవ్ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం 500 మంది నుండి 600 మంది వరకు అన్నదాన కార్యక్రమం జరుపబడును అక్కడ భోజనం చేయువారు వృద్ధులు ఇంకా టౌన్ కి వచ్చిన ప్రజలు గౌరవ మర్యాదలతో క్యూలైన్లో ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం చల్ల ఆధ్వర్యంలో జరుగును ఇలాంటి మంచి మనసున్న చల్లా రాజగోపాల్ యాదవ్ గారికి ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండవలెను అని అన్నదాత సుఖీభవ



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**బద్వేలు పల్లె వెలుగు మార్చి :8** తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనంబద్వేలు రూరల్ బద్వేలులో రోజుకో అక్రమ రేషన్ బియ్యం స్వాధీనంఇటీవల గోపవరం మండలంలో ఎన్ స్పోర్ట్స్ మెంట్ అధికారులు ఒక లారీ స్వాధీనంగురువారం బద్వేల్ నాలుగు రోడ్ల కూడలిలో పోలీసులు మరో లారీ స్వాధీనంలారీలో తరలిస్తున్న 600 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు.బియ్యం శాంపిల్స్ తీసి రెవిన్యూ అధికారులకు పంపిస్తున్నామన్న సిఐ రాజగోపాల్ మైదుకూరు నుండి చెన్నై వెళ్తుండగా పట్టుకున్న పోలీసులు.





## రంజాన్ పండుగ సమీపిస్తున్నకమిటీ రోడ్డు ఈద్గా ను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 8** ఈద్గా ను పరిశీలించి, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం, మైనార్టీ లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ డిఇఇ ని ఆదేశించారు. అలాగే ఈద్గా దగ్గర డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా నెల రోజులపాటు అత్యంత నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది. రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుంది. కఠిన ఉపవాస దీక్ష ఆచరిస్తూ, దైవ చింతనతో గడిపే ఈ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేస్తారు. "వారికి అల్లాహ్ దీవెనలు లభించాలి"అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ,



ఏఇ, ముస్లిం, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కె, ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి రాష్ట్ర మేధావులు ఫోరమ్ జాయింట్ సెక్రెటరీ ఎంపిక,,,,,,

### విరు పాక్షి రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ

**పల్లె వెలుగు పత్రిక మార్చి 8** వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా నందవరం మండల ముగతి గ్రామానికి చెందిన ముగతి విరుపాక్షిరెడ్డి(ఏంవిఆర్)ని- రాష్ట్ర బిసి సెల్ జాయింట్ సెక్రటరీ గా నియమించారు .ఇందుకు సహకరించిన ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక కి,మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కి ముగతి గ్రామ వైసీపీ నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఏంవిఆర్ మరిన్ని పదవులు పొంది మరింత ఉన్నతస్థాయి కి ఎదగాలని కోరారు. అలాగే కనకవీ డు వైయస్సార్ సీనియర్ నాయకులు కె కె. ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి రాష్ట్ర మేధావులు ఫోర మ్ జెయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు



## జాతీయ లోక్ అదాలత్ లో ....

### పలు కేసులు పరిష్కారం

**మేడ్చల్ పల్లె వెలుగు మార్చి 08:** కుషాయిగూడ లోని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో పలు కేసులను పరిష్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి బాల భాస్కరరావు పర్యవేక్షణలో పలు కేసులను విచారించి ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 21 బెంచీలలో 316 సివిల్ కేసులు, 1,87,812 క్రిమినల్ కేసులు, 19,996 ఫ్రీ లిటిగేషన్ కేసులకు పరిష్కారం చూపినట్లు కోర్టు అధికారులు తెలిపారు. అలాగే రూ.61,31,654 పరిహారం కింద చెల్లింపబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఆర్ రఘునాథరెడ్డి, అదనపు న్యాయమూర్తి జే విక్రమ్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి కిరణ్ కుమార్, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసిపి టి. మహేష్, పలువురు న్యాయమూర్తులు, కోర్టు అధికారులు పాల్గొన్నారు.

## మార్చి-1 వ తేదీ నుండి అమలులోకి వచ్చిన ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పాములపాడు -ఎస్సై

**పాములపాడు మార్చి 8 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడులోనీ, బస్టాండ్ లో ఈ మార్చి- 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన ఏపీ ట్రాఫిక్ రూల్స్ గురించి ఎస్సై- కే.సురేష్ బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్లో అమల్లోకి వచ్చిన కొత్త ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనదారులకు లైసెన్స్ లేకపోతే 5వేల రూపాయలు, హెల్మెట్ ధరించకపోతే 1000/- రూపాయలు, బండికి ఇన్సూరెన్స్ లేకపోతే మొదటిసారి 2000/-, రెండవసారి 4000/- రూపాయలు, వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే మొదటిసారి 1500/- రూపాయలు, రెండవసారి 10వేల రూపాయలు, (రేసింగ్) అంటే ప్రమాదకరమైన హై స్పీడ్ డ్రైవింగ్ చేస్తే మొదటిసారి 5000/- రూపాయలు, రెండవసారి 10వేల రూపాయలు, త్రిబుల్ రైడింగ్ మరియు ఓవర్ స్పీడ్ తో వాహనం నడిపితే 1000/- రూపాయల జరిభారాల ప్రకారం వసూలు చేయడం జరుగుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ ట్రాఫిక్ నిబంధనలు ప్రకారము లోబడి ప్రయాణించి, ప్రమాదాలకు గురి కాకుండా, తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా చిన్నపిల్లలు, యుక్త వయసు ఉన్న వాళ్లకు సెల్ ఫోన్లు ఇవ్వకండి, వాళ్లు సెల్ ఫోన్ వాడినట్లయితే చెడు వ్యసనాలకు బానిసై, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవచ్చునని, పిల్లలపై తల్లిదండ్రులు ఎల్లప్పుడు నిఘా పెట్టి, జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో ఎవరు కూడా చిన్నచిన్న తగాదాలకు, గొడవలు పడి విరోధాలు తెచ్చుకోకుండా మంచి ప్రవర్తనతో, స్నేహపూర్వకంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పవన్ కుమార్, తదితర పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.





## రేపు ఒంటిమిట్ట కోదండ రామాలయానికి రానున్న టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు

**పల్లె వెలుగు మార్చి :8** ఆలయ జీర్ణోదరణలో భాగంగా అంతరాలయ అభివృద్ధి పనులు, టీటీడీ చైర్మన్ చేతుల మీదుగా స్వర్ణ శిఖర కలశ స్థాపన.. గర్భాలయ జీర్ణోదారణ నేపథ్యంలో ఆలయ మహా సంప్రోక్షణ.. మూర్తి హోమము, పంచసూక్త పవమాన హోమమం, మహా సంప్రోక్షణ, మహాకుంభాభిషేకం, స్వర్ణ పుష్పార్చన పలు వైదిక కార్యక్రమాల్లో పాల్గొననున్న టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు.. భారీగా తరలి రానున్న భక్తజన సందోహం.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## వైయస్సార్ ఇన్చార్జి అధ్యక్షురాలు బుట్ట రేణుక,





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 8** ఎమ్మిగనూరు వైయస్ఆర్ సిపి కార్యాలయం,(శిల్పాఎస్టేట్) ఆవరణం లో.బి"అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక , బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ రాష్ట్ర విభాగ వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు బిఆర్ బసిరెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై, మునిసిపల్ కౌన్సిలర్లలను, ఎంపీపీలను, జెడ్పీటీసీలను, ఎంపీటీసీలను, సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ "మహిళలు కుటుంబాలను మాత్రమే కాకుండా, గ్రామాలను, పట్టణాలను, రాష్ట్రాలను అభివృద్ధి చేసే శక్తిని కలిగి ఉన్నారు. పాలనా రంగంలో మహిళా ప్రజాప్రతినిధుల పట్టుదల, నిబద్ధత నిజంగా అభినందనీయం. మహిళలకు రాజకీయాల్లో మరింత అవకాశాలు లభించేందుకు మనమంతా కృషి చేయాలి. బుట్టా ఫౌండేషన్ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు అండగా ఉంటుంది. ప్రతి గ్రామాభివృద్ధిలో మహిళా నాయకుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. మహిళా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మరింత ప్రభావశీలంగా పనిచేయాలి. మహిళా ప్రజాప్రతినిధుల కృషిని గుర్తించి సత్కరించడం మా గర్వకారణం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి "నవరత్నాలు" సంక్షేమ విధానంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించారు. మహిళలకు అంకితమైన సంక్షేమ పథకాలు వైయస్ఆర్ ఆసరా %-% డ్వాక్రా మహిళల రుణభారం తగ్గించి, ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం. వైయస్ఆర్ చెయూత %బాజ, ూు, దీజ%, మైనారిటీ మహిళలకు నాలుగు సంవత్సరాల్లో ?75,000 ఆర్థిక సహాయం అందజేయడం. అమ్మ ఒడి %-% తల్లుల ఖాతాలో ప్రతి ఏడాది ?15,000 జమ చేసి, పిల్లల చదువుకు అండగా నిలిచిన ప్రగతిశీల పథకం సున్నా వడ్డీ పథకం %-% మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ అందించి, ఆర్థికంగా బలపడేలా చేయడం. కాపు నేస్తం %-% కాపు మహిళలకు ఐదు సంవత్సరాల్లో ?75,000 ఆర్థిక సహాయం అందించి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం. జగనన్న సంపూర్ణ గృహ హక్కు మహిళల పేరున ఇళ్ల రిజిస్ట్రేషన్ చేయించి, భద్రత కల్పించడం. ఆటోమేటిక్ పెన్షన్ వ్యవస్థ %-% వితంతు మహిళలకు పెన్షన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు. దిశ ప్రత్యేక కోర్టులు %-% లైంగిక దాడి కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దిశ కోర్టుల ఏర్పాటు. మహిళల ఆత్మస్థైర్యం పెంచేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు %-% మహిళలకు స్వయం ఉపాధి, వ్యాపారం, నైపుణ్యాల పెంపుదలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు. సమాజాన్ని ముందుకు నడిపించే మహిళా శక్తి మహిళల అభివృద్ధి అంటే కుటుంబ అభివృద్ధి మాత్రమే కాదు, సమాజ పురోగతికి కూడా కారణం." జగన్ ప్రభుత్వం చేపట్టిన ఈ సంక్షేమ పథకాలు మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడేలా చేయడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి పార్టీ విభాగ రాష్ట్ర, జిల్లా, మండల, అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టౌన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు ఆయా మండల అధ్యక్షులు,ఎంపీపీలు, జెడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపిటిసిలు,మహిళ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్రములో భక్త బృందాలతో సమన్వయ సమావేశం



**శ్రీశైలం మార్చి 8 పల్లె వెలుగు** శీశైలం మహా క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు 27.03.2025 ?? 31.03.2025 ?? జరుగనున్నాయి. ఉగాది పర్వదినం 30.03.2025 రానున్నది. ఈ ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుండి ముఖ్యంగా ఉత్తర కర్ణాటక ప్రాంతం నుండి మహారాష్ట్రలోని షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల భక్తులు తరలివస్తారు. వీరిలో పలు ప్రాంతాల భక్తులు పాదయాత్రతో శ్రీశైలం రావడం విశేషం. ఈ సందర్భంగా (08.03.2025) కర్ణాటక రాష్ట్రములోని విజయపుర (బీజాపూర్) నగరములో భక్త బృందాలు మరియు స్వచ్ఛందసేవా సంస్థలతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమన్వయ సమావేశాన్ని పురస్కరించుకుని విజయపుర నగరములో దేవస్థానం ధర్మ ప్రచార రథంతో శోభాయాత్ర నిర్వహించబడింది. అదేవిధంగా ఈ సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం జరిపించబడుతోంది. కాగా ఉదయం విజయపుర నగరంలోని సిద్ధేశ్వరస్వామి ఆలయం, దానమ్మదేవి ఆలయం, శంకరలింగ దేవస్థానం, కాళమ్మ ఆలయం నుంచి గాంధీ సర్కిల్ మార్కెట్ మీదుగా శోభాయాత్ర జరిపించబడింది. ఈ శోభాయాత్రకుముందుగా శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్దరామ శివాచార్య మహాస్వామివారు ప్రచార రథంలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. కాగా ప్రత్యేకంగా వంద మందికిపైగా మహిళలు కలశాలను ధరించి ఈ శోభాయాత్రలో పాల్గొనడం విశేషం. శోభాయాత్ర అనంతరం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతంలోని పలు భక్తసంఘాలు, పాదయాత్ర బృందాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో దేవస్థానం (08.03.2025) మధ్యాహ్నం సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్దరామ శివాచార్య మహాస్వామివారు కూడా ఈ సమావేశంలో పాల్గొని అనుగ్రహభాషణం చేశారు. ఈ



సందర్భంగా జగద్గురు పీఠాధిపతి వారు ప్రసంగిస్తూ దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థమై ఆయా దర్శన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ఉగాది ఉత్సవాలలో ప్రతీరోజు వేలాది మంది భక్తులు ఆలయానికి రావడం జరుగుతోందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఉంటున్న కారణంగా ఉత్సవాల రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండద న్నారు. ఈ కారణంగా ఉత్సవరోజులలో దేవస్థానం వారు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగు తోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం ఈ విధానాన్ని అనుసరించడం జరుగుతోందన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర అపారమైనది.

**మహిళలు స్వతహాగా రాజ్యాలు ఏలేలా ఎదగాలి.**
**కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళలు.**
**మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణం**
**మహిళామణులను సన్మానించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి.**





**కేసముద్రం, మార్చి 08 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కల్వల గ్రామంలో కార్యదర్శితో పాటు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మార్కెట్ విధులు నిర్వర్తిస్తున్న మహిళలను మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కార్యదర్శి రాజేందర్, ఇతర సిబ్బందితో కలిసి శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు, కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో అవలోకనం చేసుకోవాలన్నారు. మహిళ తన కాళ్ళ మీద తను నిలబడాలి, రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాల్లో విప్లవాత్మక శక్తిగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితంతో ముడిపడిన సైన్స్ లేనిదే మానవ మనుగడలేదు: చిర్ర యాకాంతం గౌడ్.



**కేసముద్రం, మార్చి 08 పల్లె వెలుగు** మానవ జీవితంతో సైన్స్ ముడిపడి ఉందని, సైన్స్ లేనిదే మానవ మనుగడలేదని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా సైన్స్ నమూనాలు నిలుస్తాయని, ఉపాధ్యాయుల బోధనలకు ప్రతి రూపాలను విద్యార్థులు రూపొందించడం పట్ల విద్యార్థిని, విద్యార్థులను అభినందనందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను తోటి విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కేసముద్రం శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ సందర్భంగా డీఎన్ఏ నమూనాను రూపొందించిన 8వ తరగతి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు మహమ్మద్ హఫీజ్, కూరెల్లి సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఆర్. వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం-
### మహిళలు పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య శిబిరం
### మిరాకిల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం

**పీర్జాదిగూడపల్లె వెలుగు మార్చి 08:** మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆర్.వి ఫౌండేషన్ మరియు బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా మిరాకిల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ వైద్య శిబిరం మార్చి 9, 2025 (ఆదివారం), ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు గణేష్ మండపం, స్ట్రీట్ నెం. 2, బాలాజీ నగర్ కాలనీ, పీర్జాదిగూడ లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళలకు, పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించబడతాయి. అనుభవజ్ఞులైన వైద్యులు, ఆరోగ్య నిపుణులు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందిస్తారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"మహిళలు, పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మా ప్రధాన లక్ష్యం. ఈ వైద్య శిబిరం ద్వారా పీర్జాదిగూడ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మా ఆర్ వి ఫౌండేషన్ కట్టుబడి ఉంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను" అన్నారు.

## జీవితాంత సమయం ఇస్తాను నిరూపించండి: రాచమల్లు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 8** ప్రొద్దుటూరు జగనన్న కాలనీల కోసం గత ప్రభుత్వంలో దాదాపు రూ. 163 కోట్లతో భూములు కొనుగోలు చేస్తే రూ. 700 కోట్లు అవినీతి జరిగిందని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆరోపించారు. ఎమ్మెల్యే కోరిన విజిలెన్స్ ఎంక్వైరీలో కూడా అవినీతి అక్రమాలు జరగలేదని నివేదిక వచ్చిందన్నారు. ఎమ్మెల్యే వరదకు జీవితాంత సమయం ఇస్తాను అవినీతి చేసినట్లు నిరూపించండి అని రాచమల్లు సవాల్ విసిరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్!

"మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది, త్వరగా పాత ఇంటిని కూల్చండండి" అంటూ హడావిడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం%౩౦% తీరా లబ్ధిదారులు తమ ఇండ్లను కూల్చేసిన తరువాత, "మీ పేర్లు జాబితాలో లేవు" అంటూ నయవంచన చేసింది. కాంగ్రెస్‌ను నమ్మి ఉన్న ఇల్లు కూల్చుకుంటే%౩౦% చివరికి నట్టేట ముంచిందంటూ తలబాదుకుంటూ ఖమ్మం రూరల్ మండలంలోని పైలట్ గ్రామమైన ఆరెంపులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
### ఈ సందర్భంగా తోటి మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించిన కరస్పాండెంట్ పెట్టం రాజు



**ములుగు జిల్లా ప్రతినిధి : మార్చి 7 పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్ రైజర్స్ హైస్కూల్లో ఘనంగా జరుపుకున్న మహిళా దినోత్సవం వేడుకలు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు మాట్లాడుతూ సమాజానికే మహిళలు కీలక పాత్ర పోషించించాలని ,అన్ని రంగాలలో ముందుండాలని, మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని, తల్లిగా, భార్యగా అక్కగా, చెల్లిగా, వారి వారి బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని వారిని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లు బి. లావణ్య, జి .సుమలత, ఎం. సోనియా టి. భవాని, జే. రజిత,ఆర్. రేష్మ, ఎస్ .స్వర్ణలత, కే. లావణ్య ,డి. భవాని, ఏ. సుజాత మరియు బోధనేతర మహిళా సిబ్బందిలను కూడా ఘనంగా సన్మానాలు చేసి వారిని గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్దన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వేడుకలు సమావేశం..



**నాగల్ గిద్ద మండలం మార్చ్ /8/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ లో వీడ్కోలు సమావేశంలో సైనిక దుస్తులతో నృత్యం చేస్తున్న విద్యార్థులు దృశ్యం నాగల్ గిద్ద మండల పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి పాటలతో నృత్యం చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. కాగా ఈ కార్యక్రమానికి నాగల్ గిద్ద ఎంపీడీవో మహేశ్వర రావు ఎస్పై సాయిలు ఎంఈఓ మన్మథ కిషోర్ తదితరులు హాజరై విద్యార్థుల నృ త్యాన్ని ప్రశంసించారు.. ఈ కార్యక్రమానికి పలు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పల్లె వెలుగు నారాయణఖేడ్ మార్చ్ / 8/** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలకు ఆట పోటీలు మరియు సంగీతం మరియు నృత్యాల పోటీలను నిర్వహించిన లి ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి విచ్చేసిన మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఏ రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే అన్నారు, మహిళలు ఇంటి గౌరవాన్ని కాపాడుతారని, ముఖ్యంగా మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని వారు అన్నారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్నారన్నారు, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని మా ప్రభుత్వ ఉద్దేశం, మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే ఆట పోటీల్లో గెలుపొందిన మహిళల అందరికీ బహుమతులను ప్రధానం చేశారు అనంతరం మహిళా దినోత్సవానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే దంపతులు శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలు అందరూ మహిళల పట్ల ఇంత శ్రద్ధతో ఇంత అభిమానంతో నారాయణఖేడ్ నియోజకవర్గం లో గతంలో ఎప్పుడు ఏ నాయకుడు చేయలేని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేసినందుకు ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మహిళా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,రమేష్ చౌహాన్, సంగన్న న్యాయవాది,శివ రాథోడ్,శ్రీకాంత్ రెడ్డి,స్వప్న,పల్లవి పరుశురాం మాజీ సర్పంచ్లు, వాణి సంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,మరియు వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నార

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com